بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

సంపుటి 4
సంచిక 45
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**07 సెప్టెంబర్ 2019, 09 రబీఉల్ అవ్వల్ 1441, హి.ఖ, 07 నబువ్వత్ 1398, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَا اغۡفِرۡ لَنَا ذُنُوۡبَنَا وَاِسۡرَافَنَا
فِیۡۤ اَمۡرِنَا وَثَبِّتۡ اَقۡدَامَنَا وَانۡصُرۡنَا عَلَی
الۡقَوۡمِ الۡکٰفِرِیۡنَ (آل عمران:148)

" ఓ మా ప్రభువు! మా పాపములను క్షమించుము. హద్దులు మీరిన మా నడవడిని క్షమించుము. అవిశ్వాసులకు ఎదురొడ్డి ధృడముగా నిలుచుటకు మాకు సహాయపడుము."

(ఆలే ఇమ్రాన్: 148)

**అల్లాహ్ నామములో గొప్ప గొప్ప శుభములు, ప్రత్యేకతలు గలవు. వాటికి ప్రతి ఒక్కరు తమ హృదయాలలో చోటు ఇవ్వాలనేది నిబంధన. అతని కీర్తి ప్రతిష్టలను గూర్చి ఆలకించడం కూడ తప్పనిసరియే......, మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలు ఎంత గొప్పవిగా ఉండే వనగా వాటిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీమ్ (అల్ ఖలమ్:5) అని పేర్కొన్నది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

హుజూర్ సయ్యదుల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలతో కూడిన అద్భుతాలలో ఒక అద్భుతమే మనగా, ఒకసారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చెట్టు క్రింద సేద తీరుచుండిరి. కొంత సేపటికే అరుపులు, పిలుపుల వినికిడి విని మేల్కొనిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపులను త్రిప్పి చూడగా ఒక అజ్ఞాత వ్యక్తి ఒక ఖడ్గమును చేత పట్టుకొని దానిని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మెడపై పెట్టి ప్రక్కన కూర్చొని యుండెను. ఆ అజ్ఞాత వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మేల్కొనిన తరువాత వారితో ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! ఇప్పుడు నా చేతులలో నుండి నిన్ను ఎవరు కాపాడుతారు? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ప్రశాంతముగా, నమ్మకముగా అల్లాహ్ కాపాడునని సమాధానమిచ్చిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ అనే సమాధానమును ఒక సాధారణ మానవుని వలే ఇవ్వలేదు. అల్లాహ్ అనునది దేవుని స్వీయ నామము. పైగా పరిపూర్ణ సుగుణాలన్ని ఈ నామములోనే ఒదిగి యున్నవి. వారు (స) ఆ పేరును మనస్పూర్తిగా ఉచ్చరించడం వలన దాని ప్రభావం కూడ ఎదుటి వ్యక్తి హృదయంపైనే పడింది. ఈ పేరే వైభోపేతమైనదని అంటూ ఉంటారు. ఈ పేరులోనే అనేక శుభాలు గలవు. అంత గొప్ప అల్లాహ్ నామము గుర్తుండని వ్యక్తి ఆ నామముతో ఎలాంటి ప్రయోజనమును పొందగలడు?. మొత్తానికి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటిలో నుండి అల్లాహ్ పేరు ఎంతో వైభవముగా ఉచ్చరింపబడడం వలన అతనిలో భయాన్ని కల్గించింది. అతని చేతులు వణుకసాగాయి. ఫలితముగా ఖడ్గము క్రిందపడిపోయింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే ఆ ఖడ్గమును పట్టుకొని అతనిని ఇప్పుడు నిన్ను నా చేతిలో నుండి నిన్ను ఎవరు కాపాడుదురు? అని ప్రశ్నించిరి. అందుకు ఆందోళనకు గురైన ఆ బలహీన ఆటవిక మానవునికి ఉచ్చరించుటకు ఆ సమయంలో ఎవరి పేరు గుర్తుకువచ్చును?. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే తమ ఉధారమైన సుణాలను ప్రదర్శిస్తూ వెళ్ళుము, నేను నిన్ను క్షమించివేసాను అని మన్నించిరి. ఆపై ధైర్యం, క్షమాగుణంను నానుండి నేర్చుకో అని హితబోధ చేసిరి. ఆ ఉధారమైన సుగుణాలు అతనిపై ఎంతటి ప్రభావంను చూపాయనగా చివరికి అతడు ఇస్లాంను స్వీకరించెను.

సియర్‌లో ఈ విధముగా లిఖించబడి యున్నది. అబుల్ హసన్ ఖర్కాని వద్దకు ఒక వ్యక్తి వచ్చి తిరిగి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో అతనికి ఒక సింహం ఎదురుపడింది. అల్లాహ్ కొరకు నన్ను వదిలివేయుము అని అతడు దానిని వేడుకొన్నప్పటికి అది అతనిపై దాడి చేసెను. చివరికి అబుల్ హసన్ కొరకు నన్ను వదిలి వేయుము అని అతడు వేడుకొనగా అది విడిచి పెట్టి వెళ్ళిపోయినది. ఫలితముగా ఆ వ్యక్తి విశ్వాసంలో ఈ స్థితి ఒక సంకోచమును సృష్టించింది. అందుకని అతడు తన ప్రయాణాన్ని విరమించుకొని తిరిగి వారి వద్దకు వెళ్ళి జరిగిన వృత్తాంతమును తెలిపెను. అందుకు అబుల్ హసన్ గారు ఇదేమి క్లిష్టమైన సమస్య కాదు కదా!, వాస్తవానికి నీకు అల్లాహ్‌ను గూర్చిన వాస్తవికత తెలియదు, అల్లాహ్ పట్ల ఉండవలసిన స్వచ్ఛమైన గౌరవం, వైభవం నీహృదయంలో లేదు. నీకు కేవలం నా గురించియే తెలుసును. అందుకే నా పట్ల గౌరవం నీ హృదయంలో గలదు. అందుకే ఇలా జరిగిందని సమాధాన మిచ్చిరి. కావున అల్లాహ్ నామములో గొప్ప గొప్ప శుభములు, ప్రత్యేకతలు గలవు. వాటికి ప్రతి ఒక్కరు తమ హృదయాలలో చోటు ఇవ్వాలనేది నిబంధన. అతని కీర్తి ప్రతిష్టలను గూర్చి ఆలకించడం కూడ తప్పనిసరియే.

అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాల అద్భుతాలలో మరొక అద్భుతమేమనగా, ఒక సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద గొర్రెల ఒక పెద్ద మంద ఉండేది. ఒక వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి నేను నాజీవితంలో ఇంత పెద్ద గొర్రెల మందను ఎన్నడు చూడలేదని ఆశ్చర్యపోయెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తికి ఆ గొర్రెల మందనంతయు అనుగ్రహించిరి. అందుకు ఆ వ్యక్తి వెంటనే నిస్సంకోచముగా మీరు దేవుని సత్య ప్రవక్త అని, సత్య ప్రవక్తలు కాకుండా మరెవరు కూడ ఇంతటి గొప్ప త్యాగ స్పూర్తిని కల్గి ఉండరని కొనియాడెను. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలు ఎంత గొప్పవిగా ఉండేవనగా వాటిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీమ్ (అల్ ఖలమ్:5) అని పేర్కొన్నది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 83-85, ప్రచురణ ఖాదియాన్ 2018)

**ఖాదియాన్ వార్షిక బహిరంగ సభను గూర్చిన ముఖ్య ప్రకటణ:-**

డిసంబర్‌లో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభ ఖాదియాన్‌ను గూర్చి బదర్ వార పత్రికలో 125వ వార్షిక బహిరంగ సభ అని ప్రకటిస్తూ రావడం జరిగింది. ఈ చారిత్రాత్మకమైన సభతో పాటు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు అనుమతినిచ్చిరి. ఈ కార్యక్రమాలను గూర్చి ముందుగానే సంబంధిత జమాఅత్‌లకు సర్కులర్ ద్వారా సమాచారంను కూడ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగముగానే " తారీఖే అహ్మదియ్యత్ ఖాదియాన్" శాఖ వారు కొన్ని పరిశోధనలు, పరిశీలనలు జరిపిన పిదప సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిదిలో 2019లో నిర్వహించబడే వార్షిక బహిరంగ సభ 125వ సభ కాదు, 126వ సభ అవుతుందని విన్నవించుకోగా,

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇందుకు అనుమతినవ్వడం జరిగింది. పైగా నిర్దేశించబడిన కార్యక్రమాలను కూడ కొనసాగించ వచ్చునని అనుమతినిచ్చిరి. కావున పాఠకులు ఈ విషయాన్ని గ్రహించగలరు. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(గత సంచిక తరువాయి భాగం)

హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్(ర.జి) ఇలా పేర్కొన్నారు: హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి ఈ భవిష్యవాణిలోను (ముస్లేహ్ మౌఊద్) మిగతా భవిష్యవాణులవలే అనేక నిదర్శనాలు కలవు. ఖాదియాన్ వాసులే వారిని సరిగ్గా ఎరుగని సమయంలో ఈ భవిష్యవాణి చేసినారు. ఖాదియాన్‌లోని పెద్దలు అనేవారు తాము మిర్జా గులాం ముర్తాజాకు ఒకే కోడుకు గులాం ఖాదిర్ అనుకునెవారము, మేము ఇతణ్ణి ఎరుగము. స్వీయగ్రామ వాసులే ఎరుగని ఒక అనామక వ్యక్తి అల్లాహ్‌తాలా తనకు సంతానాన్ని ప్రసాధించునని, సజీవంగాను ఉండునని, వారిలో ఒక కుమారుడు ప్రపంచ ఖ్యాతిని గడించునని, ఆయన ద్వారా వారి ప్రచారం ప్రపంచమంతా వ్యాపించునని ఎవరు చెప్పగలరు?

ఆ బాలుడు మూడును నాలుగు చేయునని వారు (అ.స) తెలిపినారు. నాలుగో సంవత్సరంలో జన్మించునని దీని మరో భావము. ముస్లేహ్ మౌఊద్ గారు తెలుపుతున్నారు÷ ఈ భవిష్యవాణి 1886లో చేసినారు, నేను 12 జనవరి 1889లో జన్మించినాను. మరియు హ(జ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) 23 మార్చి 1889లో బైఅత్ తీసుకున్నారు. వారి ఈ భవిష్యవాణి పై జమాత్‌లోను, బయట చాలా చర్చే జరుగుతుండేది. ఆ బాలుడు ఎవరని? అడుగుతారు. హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర.జి) తెలుపుతున్నారు: హ(జ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) నాపేరు మహ్మూద్ అని పెట్టినారు. ఆ బాలుని పేరు బషీర్ 2 అని కూడ తెలుపబడింది. కావున నా పేరు బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ అని పెట్టినారు. వారి(అ.స)కు సంతానం కలుగుటతోనే ఈ భవిష్యవాణి పూర్తి అయింది, ఒకరికి మహ్మూద్ అని నామకరణం చేయు భాగ్యం కూడ ప్రాప్తించిది. మరియు ఈ భవిష్యవాణి ఏ బాలునితో పూర్తి అవుతుందని ప్రపంచం నిరీక్షించసాగింది. కావున నేను ఇది తెలుపుటకే లుధియానా వచ్చినాను. లుధియానాతో జమాత్‌కు అనేక రకాల సంబంధం, ప్రత్యేక విషిష్టత కలదు. హ(జ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఈనగరంలోనే ప్రధమ బైఅత్ తీసుకున్నారు. హ(జ్రత్ మౌల్వీ నూరుద్దీన్ (ర.జ) గారి వివాహం హ(జ్రత్ సూఫీ అహ్మద్ జాన్ కుమార్తెతో జరిగింది. హ(జ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) సతీమణి గారు కూడ ఈనగరంలో గడిపినారు. ఇదే విషయాన్ని హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర.జి) తెలిపినారు. నా బాల్యంలో ఇక్కడ కొద్దిరోజులు గడిపినట్లు నాకు గుర్తుంది. అప్పుడు నాకు రెండున్నర సంవత్సరాలు కావచ్చు, చిరు ప్రాయంలో ఉన్నందున గొప్ప సంఘటణలేవి గుర్తులేవు. కాని ఒకే ఒక్క సంఘటణ గుర్తుంది అదేమనగా! మా ఇల్లు రోడ్డుకు సమీపంలోనే ఉండేది. ఆ రోడ్డు సూటిగా ఉండేది. నేను మా ఇంటి నుండి బయటకు రాగా, చిన్న పిల్లవాడు నాకు ఎదురుగా వచ్చి నాపై చచ్చిన బల్లిని విసిరినాడు. నేను భయంతో ఏడుస్తూ ఇంటికి పరుగెత్తినాను. ఆ బజారు నాకు గుర్తున్నప్పటికీ, అది ఏ బజారు అనేది ఇప్పుడు చెప్పలేను. ఇలా నా బాల్యంలో ఇక్కడ అనేక రోజులు గడిపినాను. కావున ఈ నగరానికి అహ్మదియ చరిత్రతో అనేక రకాలుగా సంబధం కలదు.

(సేకరణ: అజ్ హలియానే లుధియాన సే ఖితాబ్-అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుటలు 257-259)

హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర.జి) తెలిపిన విధంగా ఈ నగరానికి చాలా విశిష్టత కలదనితెలుస్తుంది. మరల ఇలా తెలుపుతున్నారు. అల్లాహ్‌తాలా వైపు నుండి ప్రకటించు విషయాలను ఖశ్చితంగా ప్రజలు వ్యతిరేకిస్తుంటారని నేను భావిస్తున్నాంను. ముస్లేహ్ మౌఊద్ భవిష్యవాణిని లుధియానాకు ముందు లాహోర్, హోష్యార్ పూర్‌లలో ప్రకటించి, జల్సా(సభ) నిర్వహించినాము. నన్ను ఎవరు వ్యతిరేకించలేదు. ఎందుకు (ఎవ్వరు) వ్యతిరేకించలేదో నాకు తెలియదు. కాని లుధియానా రాగానే మిర్జా చచ్చినాడు, మిర్జా చచ్చినాడు (అల్లాహ్ క్షమించుగాక!) అని నినాదిస్తూ ర్యాలీలు తీస్తున్నారు. వీటి వల్ల మాపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఎందుకనగా! వీరు హ(జ్రత్ ముహమ్మద్ (స.అ.స) బోధనలను విస్మరించినందువల్ల అవహేళన చేస్తున్నారు. కాని హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ భవిష్యవాణి వైభవంగా పూర్తి అయింది. అల్లాహ్‌తాలా లుధియానా వాసులకు హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్‌ను విశ్వసించు భాగ్యాన్ని ప్రసాధించుగాకా! మరియు నేడు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నవారు అనుకూలంగానూ నినాదాలు చేయువారు కావాలని, హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్ దుఆ చేసినారు.

(సేకరణ: అజ్ హలియానే లుధియాన సే ఖితాబ్-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 17 పుటలు 260)

హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్‌తో వారి ఒక అనుచరునికి గల ప్రేమాభిమాన సంబంధాన్ని ప్రస్థావిస్తు: హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహుతాలా అనుహు ఇట్లు పేర్కొన్నారు: మియా అబ్దుల్లాహ్ సాహెబ్ సన్నూరీ రజియల్లాహుతాలా అనుహు వారి (అ.స)ను చాలా అభిమానించేవారు. వీరు ఒక మారు ఖాదియాన్ వచ్చి హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్‌ను కలువగా, వీరికి హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్ ఏదోపని అప్పగిచిరి. మియాసాహెబ్ (ర.జి) తన సెలవులు అయిపోగానే తిరిగివెళ్ళుటకు హ(జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలామ్‌ను అనుమతి కోరగా, హుజూర్ (అ.స) ఇంకా ఉండమని తెలిపి నారు. కావున మరిన్నిరోజులు సెలవును కోరుతూ విజ్ఞప్తిని పంపినారు. సంబంధిత శాఖ వారు సెలవులు ఇవ్వలేమని తెలిపినారు. ఇదేవిషయాన్ని వారు హుజూర్ (అ.స)కు తెలుపగా ఇంకా ఉండమని తెలిపి నారు. తాను ఇప్పుడేరాలేనని సంబంధిత శాఖకు వ్రాసినారు. (అది ప్రభుత్వ పాలన శాఖ) ఆ శాఖవారు ఉద్యోగం నుండి తొలగించినారు. హుజూర్ (అ.స) ఉండమని తెలిపిన,రెండు, మూడు నెలలు ఉన్నతర్వాత తిరిగి వెళ్లినారు. ఏ అధికారి వారిని తొలగిచినారో ఆయనకు ఆ హక్కులేదని పాలన శాఖవారు తెలిపినారు. వారు మళ్ళి నియమించ బడుటయేకాదు' ఖాదియాన్‌లో గడిపిన కాలానికి జీతము కూడ లభించింది.

హ(జ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహుతాలా అనుహు: మరో ఉదాహరణనిస్తూ కపుర్తలా వాసి మున్షీ జఫర్ అహ్మద్ సాహెబ్ గాధను వివరించినారు. నేను డల్‌హౌసి ప్రయాణంలో ఉండగా మియా అతాఉల్లాహ్ సాహెబ్ వకీల్ ఈ గాధను వివరించినారు. ఇది 1934 అల్ హాకమ్ పత్రికలోను ప్రచురితమైంది. కావున మున్షీ జఫర్ అహ్మద్ సాహెబ్ తెలిపినదానినే' (ముస్లేహ్ మౌఊద్) తెలుపుతాను. మున్షీ సాహెబ్ఇలా తెలుపుతున్నారు. నేను రాజ్యాంగ శాఖ వ్యాజ్యాలలో పని చేస్తుండేవాణ్ణి, ఒకసారి వాటిని ముసివేసి ఖాదియాన్ వచ్చినాను. మూడవ రోజు తిరిగి వెళ్ళుటకు అనుమతి కోరగా హ(జ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఉండమని తెలిపినారు. మళ్ళి అడుగుట సబబుకాదని అడుగలేదు. ఇలాగె నెల రోజులు గడిచాయి, అటు వ్యాజ్యపు పత్రాలు నా గృహములోనే ఉన్నందున పని ఆగిపోయి చాలా ఉత్తరాలు రాసాగాయి. ఆ ఉత్తరాల సంగతే మర్చిపోయాను. హుజూర్ (అ.స) సహచర్యంలో విచిత్ర ఆనందము, సల్లీనత ఉన్నందున ఉద్యోగానికి వెళ్ళాలనిపించేది కాదు, దేని గురించి పట్టింపులేదు. మరో తీవ్ర ఉత్తరం రాగానే నేను దానిని హ(జ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) కు చూపినాను. వారు దానిని చదివి నేను రాలేనని వ్రాయమని తెల్పినారు. నేను ఆ వ్యాఖ్యలనే వ్రాసినాను. మరో నెల రోజుల తర్వాత ఎన్ని రోజులైందని అడిగి, వారే (అ.స) లెక్కవేసి వెళ్ళమని అన్నారు. నేను కపుర్తలా వెళ్ళి,ఉద్యోగం ఉందో లేదా తీసివేసినారో, ఏమైందో తెలుసుకొనుటకు మేజిస్ట్రేట్ లాల్ హర్ చంద్ దాస్ ఇంటికి వెళ్ళనాను.

(8వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదియ్య ఫ్రాన్స్ వార్షిక బహిరంగ సభ ప్రారంభమవుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జల్సను ఒక ప్రత్యేక ధార్మిక సమావేశమని పేర్కొనిరి. తమ ధార్మిక, విజ్ఞాన, ఆధ్యాత్మిక ప్రగతి మరియు అభివృద్ధి కొరకు మనమిక్కడ సమావేశమైనామనే వాస్తవాన్ని ఇందులో పాల్గొను ప్రతి వ్యక్తి స్పష్టముగా గ్రహించవలెను. మన ధార్మిక, ఆధ్యాత్మిక, విజ్ఞాన స్థితిని ఎలా మెరుగు పరుచుకోవాలి అనే ఆలోచనతో ఈ మూడు రోజులను మనము ఇక్కడ గడపవలెను. ఒకవేళ ఈ ఆలోచన లేకుండా జల్సాలో పాల్గొన్నచో జల్సాలో పాల్గొనడం నిరర్థకమగును.

(వార్షిక సభ) ఉద్దేశ్యములను తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లన్నారు. పరలోకమును గూర్చి చింతించుము. జల్సాలు ఎందుకు నిర్వహించబడు చున్నవనగా జల్సాలో పాల్గొనువారు ఆయా ప్రాంగణంలో కూర్చొని పరలోకంను గూర్చి చింతించుకోవలెను. దైవ భీతి ఏర్పడవలెను, నిష్కాపరత కలుగవలెను, నిర్మల హృదయము ఏర్పడవలెను, పరస్పరం ప్రేమానురాగ, సోదరభావమైన వాతావరణము ఏర్పడవలెను, నిరాడంబరత, వినయము కలుగవలెను, సత్యమును పాటించవలెను, ధార్మిక సేవకు సన్నద్ధం కావలెను.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో కల్పించ దలచిన ఈ విషయముల పట్ల ఆసక్తి చూపవలసిన ఆవసరము మనకు ఎంతైన ఉన్నది. కనిపించే పొట్టు కాకుండా లోపలి గుజ్జు వలే స్ఫూర్తి కూడ చాలా ముఖ్యం. ఈ విషయములను దృష్టియందుంచుకొని మనము ఈ ఉద్దేశ్యముతో ఈ జల్సలో పాల్గొంటున్నామా? ఈ లక్ష్యములను పొందుటకు మనలో చింతన వున్నదా? అని మనము మన ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

ఈ ఉద్దేశ్యమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా మనకు ప్రార్థన, ఆరాధన పద్ధతులు నేర్పించెను. ఆ పద్దతులేమిటి?. ఆ పద్దతి నమాజ్ సలుపు విధానం. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు సూచించెను. اِنَّ الصَّلٰوةَ كَانَتْ عَلَى الْمُؤْمِنِيْنَ كِتٰبًا مَّوْقُوْتًا అనగా నిశ్చయముగా నమాజ్‌ను నిర్ణీత సమయములో సలుపుట విశ్వాసుల కర్తవ్యము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిర్ణయిత సమయంలో నమాజ్ సల్పు విధానానికి నేను అధిక ప్రాధాన్యత నిచ్చెదను.

కావున ఎవరైతే అల్లాహ్ తాలా కొరకు అతని ఆదేశాలను పాటిస్తూ పరస్పరం ప్రేమాభిమానాలను కల్గి ఉంటారో, వారే అల్లాహ్ ప్రేమను పొందగలరు. ఇతర పదాలలో చెప్పదలచినచో ఎవరైతే పై విధముగా నడుచుకొనరో వారు అల్లాహ్ తాలా కోపతాపాలకు గురిఅవుతారు. కావున మనలో ప్రతి ఒక్కరు తమలో ఈ స్ఫూర్తిని కల్పించుకోవలసిన అవసరం ఎంతైన గలదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనతో తీసుకున్న బైఅత్ ప్రతిజ్ఞలో నిరాడంబరత, వినయముతో జీవితమును గడుపుతానని ఒక నిబంధన గలదు. ఈ ప్రతిజ్ఞనను నిర్వర్తించుట మన బాధ్యత. మనము చేసిన బైఅత్ ప్రతిజ్ఞను నెరవేర్చుటకు ప్రయత్నించుటయే సత్యము వైపు అడుగు వేయుట అనబడును. కావున బైఅత్ నిబంధనలను పదే పదే చదువుతూ ఉండాలి. ఆపై మనం నిజాయితితో వాటిని ఆచరిస్తున్నామా అని పరిశీలించుకోవాలి. అందుకు అనుగుణముగా జీవించుటకు ప్రయత్నించాలి.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 04 అక్టోబర్ 2019 ( 04 ఇఖాహ్ 1398 హి.ష) తేదీన జల్సా సాలాన జమాఅత్ అహ్మదియ్య ఫ్రాన్స్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదియ్య ఫ్రాన్స్ వార్షిక బహిరంగ సభ ప్రారంభమవుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జల్సను ఒక ప్రత్యేక ధార్మిక సమావేశమని పేర్కొనిరి. తమ ధార్మిక, విజ్ఞాన, ఆధ్యాత్మిక ప్రగతి మరియు అభివృద్ధి కొరకు మనమిక్కడ సమావేశమైనామనే వాస్తవాన్ని ఇందులో పాల్గొను ప్రతి వ్యక్తి స్పష్టముగా గ్రహించవలెను. మన ధార్మిక, ఆధ్యాత్మిక, విజ్ఞాన స్థితిని ఎలా మెరుగు పరుచుకోవాలి అనే ఆలోచనతో ఈ మూడు రోజులను మనము ఇక్కడ గడపవలెను. ఒకవేళ ఈ ఆలోచన లేకుండా జల్సాలో పాల్గొన్నచో జల్సాలో పాల్గొనడం నిరర్థకమగును. నేటి ఈ ఆధునిక కాలములో ప్రపంచీకులు అల్లాహ్ తఆలాను మరచి పోతున్నారు. ప్రతి ధర్మమును విశ్వసించువారు తన ధర్మము నుండి దూరమవుతున్నారు. ప్రతి సంవత్సరము ఒక పెద్ద సంఖ్యలో ప్రజలు దేవున్ని నుండి దూరమై నాస్తికులుగా మారుతున్నారు. చివరికి ముసల్మానుల పరిస్థితి కూడ ఇలాగే ఉంది. వీరి వ్యవహారమును చూసినచో తమను తాము ముసల్మానులని ప్రకటించుకున్నను, తుదకు వీరు కూడ ప్రాపంచికమునకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఒకవైపు నేటి కాలపు ఇమాంను స్వీకరించామని వాగ్దానం చేయు మనం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం ధార్మిక పునరుద్ధరణకు నేటి కాలంలో అల్లాహ్ తాలా అవతరింపజేసిన అవతారుణ్ణి స్వీకరించామని ప్రకటించుకునే మనం, ఆపై మసీహ్ మౌవూద్, మహ్దియే మౌవూద్ లక్ష్యాన్ని పూర్తిచేయుదుమని ప్రతిజ్ఞ చేసిన మనం మ న పరిస్థితులను మెరుగు పరచుకోనిచో మనము మసీహ్ మౌవూద్ బైఅత్ చేయుట ఆధ్యాత్మిక స్ఫూర్తి రహిత ఒక బాహ్య ప్రకటనగా మాత్రమే అనబడుతుంది. మన బైఅత్ ప్రతిజ్ఞను మనము పూర్తి చేయనిచో అది నామమాత్రముగా మిగిలి పోవును. అలాంటప్పుడు మనము ఇక్కడ జల్సలో పాల్గొనుట ఒక ప్రాపంచిక జాతరలో పాల్గొన్నట్లగానే యుండును. కావున ప్రతి అహ్మదీ ఎంతో ఆలోచించవలసిన సమయమిది. ఒక ఆవేధనతో తమను తాము ఆత్మపరిశీలన చేసుకొను సమయమిది. అలా కానిచో మన ఈ ప్రయత్నాలన్ని నిరార్థకమవుతాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించిన జల్సా నిర్వాహణకు గల లక్ష్యాలను మన ముందు ఉంచుకొని మనలను మనం పరిశీలించుకున్నచో ఈ మూడు రోజుల లక్ష్యాలను పూర్తి చేసిన వారమే గాకుండా జల్సాలో పాల్గొనువారి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన దుఆలను కూడ పొందువారగుదుము. ఆ తరువాత వాటిని తమ జీవితపు శాశ్వత భాగములుగా చేసుకొని తమ ఇహపర లోకములను చక్కదిద్దుకొను వారగుదురు. ఫలితముగా మన స్థితులలో మార్పులు వచ్చును. సత్కర్మల కొరకు మనం చేయు ప్రయత్నములు, అందుకు అనుగుణముగా మనం నడుచుకున్నచో మన సంతానమును ధార్మిక మార్గములో నడిపించుకున్న వారమేగాకుండా, వారిని దేవుని సామిప్యంనకు చేర్చిన వారము మరియు దేవుని అనుగ్రహములను పొందుటకు అర్హులను చేసిన వారమగుదుము.

మనము బైఅత్ ప్రతిజ్ఞను పూర్తి చేయదలచినచో, మన సంతానమును రక్షించుకోదలచినచో జల్సా నిర్వాహణ ఉద్దేశ్యములను పాటించవలెను. ఈ విషయములు ఇక ముందు మన జీవిత భాగములుగా మారుననే సంకల్పముతో ఈ మూడు రోజులను గడపవలెను. జల్సా

(వార్షిక సభ) ఉద్ధేశ్యములను తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లన్నారు. పరలోకమును గూర్చి చింతించుము. జల్సాలు ఎందుకు నిర్వహించబడు చున్నవనగా జల్సాలో పాల్గొనువారు ఆయా ప్రాంగణంలో కూర్చొని పరలోకంను గూర్చి చింతించుకోవలెను. దైవ భీతి ఏర్పడవలెను, నిష్కాపరత కలుగవలెను, నిర్మల హృదయము ఏర్పడవలెను, పరస్పరం ప్రేమానురాగ, సోదరభావమైన వాతావరణము ఏర్పడవలెను, నిరాడంబరత, వినయము కలుగవలెను, సత్యమును పాటించవలెను, ధార్మిక సేవకు సన్నద్ధం కావలెను. (షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 394).

ఈ ఉద్ధేశ్యముతో నేడు మనమిక్కడ గుమికూడితిమి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశము ప్రకారము వారి(అ)ని విశ్వసించు ప్రతి పురుషుడు, స్త్రీ, యువకుడు, వృద్ధునిలో ప్రాపంచిక విషయములకు అతని దృష్టిలో ఎలాంటి ప్రాధాన్యత లేని విధంగా కేవలం పరలోక వ్యాకులత యే వారిలో కలుగవలెను. ఈ అత్యాధునిక ప్రపంచములో నివసిస్తున్న వారికి ఇది చాలా పెద్ద పని, ఒక గొప్ప సవాలు. దీనిని పూర్తి చేయుటకు చాలా కృషి చేయవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలాపై పూర్తి నమ్మకమున్నప్పుడే, ఈ జీవితము కొన్ని సంవత్సరములకు పరిమితమైనదని విశ్వాసమున్నప్పుడే పరలోక చింతన కలుగును. ఎక్కువగా 80 సంవత్సరాల జీవితం జీవించ వచ్చును లేదా 90 సంవత్సరాల జీవితంను జీవించవచ్చును ఇంకా ఎక్కువగా అయినచో 100 సంవత్సరాల జీవితంను జీవించవచ్చును. ఇన్ని సంవత్సరాల జీవితం కూడ అందరికి దక్కదు. అనేకులు ఈ స్థాయికి చేరకముందే ఈ లోకం నుండి వెళ్ళిపోతుంటారు. దీని తరువాతయే పరలోక జీవితం ప్రారంభమవును. అదే శాశ్వత జీవితమనబడును. కావున తాత్కాలిక వస్తువును శాశ్వత వస్తువు కొరకు త్యాగము చేసినవాడే తెలివిమంతుడు. కాని జరుగుతున్నదేమనగా మనము ఈ తాత్కాలిక వస్తువు, తాత్కాలిక జీవితము కొరకు శాశ్వత జీవితమును త్యాగము చేస్తున్నాము. ఇలా చేసి ఈ ప్రాపంచికులు తమను తాము గొప్ప మేధావులుగా భావిస్తున్నారు. కాని ఒక విశ్వాసి ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తాడు, వ్యవహరించవలెను. అప్పుడే అతడొక విశ్వాసి అనబడును. అతడు తన హృదయములో దైవభీతి కలిగి వుండును. అల్లాహ్ తఆలా పట్ల అతని మనసులో భయముండును. అల్లాహ్ తఆలా ప్రేమ ప్రాపంచిక ప్రేమలన్నిటిని జయించును. పరలోకములో శిక్షించ బడుదుమనే ఆలోచనలతో అల్లాహ్ తఆలా పట్ల భయము, భీతి కలుగ కూడదు. నా ప్రియమైన దేవుడు అసంతృప్తికి గురగుననే భావన కలిగి అల్లాహ్ పట్ల భయము, భీతి కలుగవలెను. ఇటువంటి ప్రేమపూర్వక భావాలున్నప్పుడే మానవుడు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుటకు ప్రయత్నించును. పరలోక జీవితంను దృష్టియందుంచుకొనియే మానవుడు నడుచుకొనవలెను. అప్పుడే మానవునికి నా దేవుడే నా సంరక్షుడనే నమ్మకం, నా దేవుడే నన్ను అనుగ్రహించుననే విశ్వాసం కలుగుతుంది. అందులో ధార్మిక, ప్రాపంచికపు అన్ని రకాల అనుగ్రహాలు గలవు. నేను అతని ఆరాధనల హక్కును చెల్లించినచో, అతడే సర్వశక్తులకు అధికారి అని భావించి అతని ముందే మోకరిల్లినచో అతని అనుగ్రహాలను పొందువాడినగును అని తెలుసుకొనును. ఇన్షా అల్లాహ్. అతడు తెల్పినట్లుగా మంచిని అనుసరిస్తూ, చెడును నివారిస్తూ జీవించినచో అతని అనుగ్రహాలకు వారసుడినవుతాను. అంతేగాకుండా అల్లాహ్ పట్ల సంపూర్ణ విధేయతను ప్రదర్శిస్తూ, దైవభీతిని పెంపొందించు కుంటూ అతని మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చినచో అతడు నా పట్ల ప్రీతిని ప్రదర్శించును అనే ఆలోచనను కూడ కల్గి యుండవలెను. నిశ్చయముగా ఇలాంటి ఆలోచనలే, అందుకు అనుగుణమైన నడవడికయే అల్లాహ్ చేసిన వాగ్దానాల ప్రకారం అతని అనుగ్రహాలను, శుభములను పొందుటకు అర్హులను చేయును. ఇట్టి ఆలోచనలను కల్గి ఉన్నవారే ధార్మికతను అవలంభించు వారనబడుదురు. అనగా అల్లాహ్ తాలా ఆదేశాలన్నింటిని వారు ఆచరించెదరు. వారి హృదయాలు సున్నితముగా ఉండును. సున్నితముగానే ఉంటాయి. ఎందుకనగా అనుక్షణం వారి మనస్సులో దేవుని ధ్యాస ఉండును. ఇలాంటి వారి హృదయంలోనే దేవుని ప్రీతికై ఇతరుల కొరకు ప్రేమాభిమానాలు ఉండును. అనగా వారు చూపించే ప్రేమాభిమానాలు వారి స్వార్థం కొరకు కాకుండా కేవలం దేవుని కొరకు మాత్రమే అయి ఉండును. అదే విధముగా నిష్టాపరతను అవలంభించువారు గలరు. వారిలో విధేయత నిండి యుండును. వారు చూపించే విధేయత కేవలం ధనవంతులకు, ప్రాపంచీకులకు, ప్రభావశీలురలకు, తమ సమాన స్థాయిని వారి వరకే పరిమితం చేయకుండా పేదల ముందు, నిస్సహాయుల ముందు ఆపన్నహస్తుల ముందు కూడ ప్రదర్శించెదరు. ఇలాంటి వారే ఎల్లప్పుడు న్యాయబద్ధముగా నడుచుకుందురు. సూటిగా మాట్లాడే విధానమే దేవున్ని సన్నిధికి చేర్చుననే విశ్వాసాన్ని, అబద్దము అన్యారాధనకు దారి తీయుననే నమ్మకాన్ని కల్గి ఉంటారు. ఒకవేళ వారికి పరలోక చింతన ఉన్నచో, దేవున్ని పట్ల భయమున్నచో, ధార్మికత వాస్తవికతను వారు గ్రహించినచో అలా ఒక వ్యక్తి విశ్వాసి అని పిలువబడుచూ ఎందుకు అబద్దమును పలుకును?. కావున పై అంశాలను అవలంభించువారు, సత్కార్యముల స్ఫూర్తిని గ్రహించువారే నిశ్చయముగా ధార్మిక కార్యకలాపాలలో ముందు ఉంటారు. అలా కానిచో మనం చేయునట్టి ధార్మిక సేవకూడ చూడడానికి ఏదో స్వప్రయోజనాల కొరకే చేయబడు చున్నవనే భావన కల్గిస్తుంది. ముసల్మానులలో ఎంతో మంది ఉలమాలు ధార్మిక సేవలో నిమగ్నమై ఉన్నట్లు మనకు కనిపిస్తుంటారు. కాని వాస్తవానికి అంతర్గతముగా వారి మతముపై వారే దౌర్జన్యము చేస్తుంటారు. ఎందుకనగా వారిలో నిష్టాపరత లోపించును. దేవుని పట్ల భయము కనిపించదు. వారికి పరలోక జీవితం కన్న ప్రాపంచిక జీవితంపైనే మక్కువ ఎక్కువగా ఉండును. కాని బహిరంగముగా మాత్రము దేవుని పేరును, పరలోక ప్రస్తావనను ఉచ్చరించెదరు.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలో కల్పించ దలచిన ఈ విషయముల పట్ల ఆసక్తి చూపవలసిన ఆవసరము మనకు ఎంతైన ఉన్నది. కనిపించే పొట్టు కాకుండా లోపలి గుజ్జు వలే స్ఫూర్తి కూడ చాలా ముఖ్యం. ఈ విషయములను దృష్టియందుంచుకొని మనము ఈ ఉద్ధేశ్యముతో ఈ జల్సలో పాల్గొంటున్నామా? ఈ లక్ష్యములను పొందుటకు మనలో చింతన వున్నదా? అని మనము మన ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. మానవ బలహీనతల వలన ఈ విషయములను అనుసరించుటలో గతంలో ఏవైన తప్పిదాలు, లోపాలు జరిగినచో ఇక ముందైన మనము ఒక క్రొత్త సంకల్పముతో ఈ సద్భావములను అలవర్చుకొనుటకు, వాటిని అనుసరించుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించాలని నిశ్చయించుకున్నామా?, నిశ్చయించుకోగలమా?. ప్రపంచము కంటే ఎక్కువ పరలోకము గురించి చింతిస్తామని, మేము అల్లాహ్ భీతి, అతని భయము, అతని ప్రేమకు అన్ని అంశములపై ప్రాధాన్యతనిత్తుమని, నిష్కాపరత సూక్ష్మ మార్గములలో పయనించుటకు ప్రయత్నింతుమని, మేము పరస్పరం తమ మనసులలో నిర్మలత్వము కలిగించుకొంటామని, ప్రేమ, సోదరభావము ఆదర్శంగా నిలిచే విధంగా మేము పరస్పరం ప్రేమ, సోదరభావము కలిగించు కొంటామని, నిరాడంబరతతో, వినయముతో ముందుకెళ్లుతామని, ఈ అహ్మదీయులు సత్యముపై నిలుస్తారు, సత్యమే పలుకుతారు, ఇందుకై పెద్ద పెద్ద నష్టములను కూడ భరిస్తారని ప్రతి ఒక్కరు అనే విధంగా మేము సత్యము పలుకుచూ, సూటిగా మాట్లాడడంను మా ప్రత్యేకతగా మార్చు కుంటామని, ధార్మిక కార్యకలాపాలలో ఎల్లప్పుడు ముందుటూ ఉదాహరణగా నిలుస్తామని, ఇందుకై అల్లాహ్ ధర్మ సందేశమును తమ చుట్టు ప్రక్కలలో వున్న ప్రతి ఒక్కరికి అందజేయుటకు గతంలో కన్న అధికముగా కృషి చేయుదుమని. నిజమైన ఇస్లాం ఏమిటో వారికి తెలియపర్చుతామని నేడు వాగ్దానము చేయవలెను.

ఒకవేళ మనము మన ఈ ప్రతిజ్ఞను పూర్తి చేయువారైనచో, ఇందుకు అనుగుణముగా మన జీవితాలు గడిచినచో నిశ్చయముగా మనము మన బైఅత్ ప్రతిజ్ఞను పూర్తి చేయువారము కాగలము.

కనుక నేడు ఈ విషయముల సాధనకై నేడు ఒక ప్రణాళికను రచించుటకు సంకల్పించండి. పరలోక చింతన, అల్లాహ్ పట్ల భీతి కలిగిన వారు అన్నింటికన్న ముందుగా తమ ప్రార్థనలను సంరక్షించు కొందురు. అల్లాహ్ తాలా తన జీవితానికి ఏ లక్ష్యమును నిర్దేశించాడని తెలుసుకొనుటకు ప్రయత్నించును. మానవ జీవిత ఉద్దేశమును గూర్చి అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ (అజ్జారియాత్ :57)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ సూక్తి అనువాదమిట్లు తెలిపిరి. నన్ను గుర్తించుటకు, నన్ను ఆరాధించుటకు నేను జిన్నాతులను, మానవులను పుట్టించాను. ఈ సూక్తి అనుసారము మానవుని జీవిత అసలు ఉద్దేశ్యము దైవారాధన, అల్లాహ్ తఆలాను గుర్తించుట, అల్లాహ్ తఆలా కొరకు అంకితమగుట అని తెలుస్తుంది.

కావున మానవుడు తన జీవిత ఉద్దేశమును నిర్ణయించుకొను అధికారమును కల్గి లేడు అనే విషయము ఇక్కడ బహిర్గతమవుచున్నది. ఆ అధికారం ఎందుకు లేదనగా మానవుడు తన ఇష్టానుసారం ఈ ప్రపంచములోకి ప్రవేశించడు, ఆపై తన ఇష్టానుసారం ఈ ప్రపంచము నుండి తిరిగి వెళ్ళిపోడు. అతడు కేవలం ఒక జీవం మాత్రమే. అతని సృష్టికర్త అతనికి ఇతర జీవాలకన్న అద్భుత సామర్థ్యములను అనుగ్రహించెను. ఆపై అతని జీవితానికి ఒక పరమార్థమును నిర్ణయించెను. ఒక లక్ష్యమును కల్పించెను. కావున ఈ ఉద్దేశమును మానవులలో ఎవరు గుర్తించినను గుర్తించక పోయినను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిర్మొహమాటముగా దేవున్ని గుర్తించడం, అతనిని ఆరాధించడం, అతనికై అంకితమై పోవడమే మానవుని జీవిత పరమార్థము. (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రుహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 414)

ఈ ఉద్దేశ్యమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా మనకు ప్రార్థన, ఆరాధన పద్ధతులు నేర్పించెను. ఆ పద్దతులేమిటి?. ఆ పద్దతి నమాజ్ సలుపు విధానం. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు సూచించెను. اِنَّ الصَّلٰوۃَ کَانَتۡ عَلَی الۡمُؤۡمِنِیۡنَ کِتٰبًا مَّوۡقُوۡتًا (అన్నిసా: 104)

అనగా నిశ్చయముగా నమాజ్‌ను నిర్ణీత సమయములో సలుపుట విశ్వాసుల కర్తవ్యము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిర్ణయిత సమయంలో నమాజ్ సల్పు విధానానికి నేను అధిక ప్రాధాన్యత నిచ్చెదను. (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 63)

ఈ అంశం నాకు చాలా ప్రీతికరమైనది, ఇష్టమైనది. ఈ అంశం అనగా సమయానుకూలముగా నమాజ్ సలుపడం. కాని నేటి కాలంలో చిన్న చిన్న విషయాలకే అనేకులు నమాజ్‌లను సమయస్ఫూర్తితో సలుపక పోవడంను, అశ్రద్ధ చూపడంను, మరి కొందరు అసలు నమాజ్‌ల పట్ల పూర్తి బాధ్యతరహితముగా వ్యవహరించడంను, నమాజ్ సల్పకపోవడంను మనం చూస్తూనే ఉన్నాము. 5 పూటలకు బదులుగా 3 లేదా 4 పూటల నమాజ్‌లను సల్పుదురు. నిర్లక్ష్యమును వహిస్తుంటారు. వాస్తవానికి నమాజ్‌లను సంరక్షించుకోండని అల్లాహ్ తాలా విశ్వాసులకు ఆదేశించడం జరిగింది. ఈ విషయమునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. حٰفِظُوۡا عَلَی الصَّلَوٰتِ وَالصَّلٰوۃِ الۡوُسۡطٰی (బఖరహ్: 239) అనగా అన్ని నమాజుల విషయంలో, ప్రత్యేకంగా పనుల మధ్యలో వచ్చే నమాజ్‌ను సలుపుటకు విధిగా కృషి చేయండి. కాని మనంలో అధికులు వ్యాపారములు, ఉద్యోగాల సాకుతో ప్రత్యేకించి జొహర్ మరియు అసర్ నమాజ్‌లను సలుపడంనే వదిలివేస్తుంటారు. టీ.విలో వచ్చే కార్యక్రమాల కోసం, లేదా ఏవేని ఇతర కార్యక్రమాల కోసం కొందరు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను సలుపడంను వదిలి వేస్తుంటారు. మనము అల్లాహ్ తఆలా ఈ ఆదేశమును పాటిస్తున్నామా? లేదా?అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరీశిలన చేసుకోవలసిన అవసరమున్నది. కేవలం జమాఅత్ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొని, రమజాన్ మాసంలో సామూహిక ప్రార్థనలు సలిపి మేము అల్లాహ్ తాలా ఆదేశాను సారం నడుచుకుంటున్నామని, మిగిలిన రోజులలో అందుకు అనుగుణముగా నడుచుకున్న నడుచుకోక పోయిన జరిగేదేమి లేదని భావించుకునే వారు కూడ ఉన్నారు. కాని నమాజ్ ప్రాముఖ్యతను గూర్చి అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఎలాంటి ఆదేశాలిచ్చారు అనే విషయాన్ని ఇలాంటి వారు గ్రహించవలసిన, అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైన గలదు. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

اِنَّمَا یَعۡمُرُ مَسٰجِدَ اللّٰہِ مَنۡ اٰمَنَ بِاللّٰہِ وَالۡیَوۡمِ الۡاٰخِرِ (అత్తౌబహ్:18) అనగా అల్లాహ్ తఆలా, ప్రళయ దినముపై నమ్మకమున్న వారే మస్‌జిదులను జనావాసాలుగా మారుస్తారు. ఆం హజ్రత్ సల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: మీలో ఎవరైన మస్జిద్‌కు వచ్చి నమాజ్ సలుపడంను చూసినచో అతడు విశ్వాసుడని మీరు సాక్ష్యమివ్వుడు. ఇలా ఎందుకనగా అల్లాహ్ మరియు ప్రళయదినముపై విశ్వాసమున్న వారే అల్లాహ్ మస్జిద్‌లను జనావాసాలుగా మారుస్తారు అని అల్లాహ్ తాలా తెలిపెను. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ మసాజిద్ వల్ జమాఅత్ ..... హదీస్ 802)

మాటవరుసకు మనమందరము విశ్వాసులమని అనుకుంటాము. కాని అల్లాహ్ తఆలా గృహమును జనావాసాలుగా మార్చినవారే అల్లాహ్ తఆలా మరియు అతని దృష్టిలో విశ్వాసులనబడుదురు. ఎందుకనగా వారికి అల్లాహ్ మరియు ప్రళయ దినముపై విశ్వాస ముండును. కేవలం నామ మాత్రముగా మస్‌జిద్‌నకు వచ్చినచో సరిపోదు. అల్లాహ్ తఆలా, ప్రళయ దినముపై నమ్మకముతో రావలెనని ఇక్కడ ఎంతో స్పష్టముగా తెలుపడం జరిగింది. ఇటువంటి ఆలోచన గల వ్యక్తికి అల్లాహ్ తఆలా పట్ల భయము వుండును. కావున అతడు మస్‌జిదుకు వచ్చి అశాంతికి పాల్పడడు. వినాశనమును కోరునట్టి నమాజ్ సలుపువారిలో అతడు పరిగణించ బడడు. ఇలాంటి వారు అల్లాహ్ తాలా ప్రీతిని కోరుటకు బదులు దేవుని కోపాగ్నికి గురవుతుంటారా? కాదు. ఇలాంటి వారు ధార్మికత గలవారు. ప్రళయ దినమును విశ్వసించు వారి హృదయము, దైవభీతి గల వారి హృదయము మృదువుగా ఉండును. వారి హృదయములో ప్రేమాభిమానాలు, సోదరభావాలు ఉండును. వారు విధేయులై ఉంటారు, సత్యముపై స్థిరముగా ఉందురు. శాంతియుతమైన ఇస్లాం బోధనలను వారు వ్యాపింప జేయుటకు ప్రయత్నించెదరు. వారి మస్జిద్‌లు భయాందోళనలతో కూడినవై, విద్రోహ కార్యకలపాలకు నిలయముగా ఉండవు. అందుకే " విద్రోహములను, ఉపద్రవములను పునాదిగా చేసుకొని నిర్మించబడిన మస్జిద్‌లలో కాకుండా ధార్మికతను పునాదిగా చేసుకొని నిర్మించబడిన మస్జిద్‌లలోనే మీరు నమాజ్‌లు సల్పుము." అని అల్లాహ్ తాలా ఆదేశించెను. కావున నిష్ఠాపరతను పాటిస్తూ మస్‌జిదులను జనావాసాలుగా మార్చుటకు ప్రయత్నించువారే అల్లాహ్ హక్కులను, అతని దాసుల హక్కులను కూడ చెల్లిస్తారు. ఇటువంటి వారికే శుభవార్తనందిస్తూ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నారు. ప్రళయ దినమున అల్లాహ్ దేవదూతలను ఇట్లు ఆదేశించును. నా దాసుల నమాజులను లెక్కించుము. అనగా ముందుగా ఇతడు నమాజ్ సల్పువాడా? కాదా? అని చూడుము. ఎవరైతే నమాజ్‌లు సల్పేదరో వారిని గూర్చి వీరు నమాజ్‌లు సల్పువారు అని వారి కర్మల పుసక్తములో లిఖించబడును. అలా అతని నమాజ్‌ల లెక్కలు పూర్తి గావించబడును. కాని మరల ఇలా తెలుపడం జరిగింది. ఎవరి విధించబడిన (ఫర్జ్) నమాజులలో తగ్గుదల ఏర్పడినచో వారి అదనపు (నఫిల్) నమాజులను లెక్కించమని ఆదేశించును. అనగా ఫర్జ్ నమాజులలో తగ్గుదల ఏర్పడినచో నఫిల్‌తో పూర్తి చేయుమని ఆదేశించబడును. (సునన్ అబూ దావూద్, కితాబు స్వలాత్,..హదీస్ 864).

ఇక్కడ అల్లాహ్ తాలా నా దాసులని పేర్కొనడం జరిగింది. దాసులనగా స్వయముగా బాధ్యతతో దేవుని దాస్యత్వంను స్వీకరించుటకు ప్రయత్నించువారు మరియు అతని హక్కులను నెరవేర్చుటకు కృషి చేయువారని అర్థం. అయినా కూడ మానవుడు స్వభావరీత్య బలహీనుడై నందున కొన్ని పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. కొన్ని విషయాలను మరిచిపోవడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అల్లాహ్ తాలా క్షమాగుణంతో తన దాసున్ని సత్కార్యముల త్రాసును భారం చేయుటకై నవాఫిల్‌ను ఫర్జ్‌లో కలిపి ఫర్జ్‌లను పూరించును. ప్రత్యేకమైన దైవభీతి గలవారే నవాఫిల్‌ను సల్పుతుంటారనే విషయాన్ని ఇక్కడ మనం గ్రహించాలి. నవాఫిల్ బహిరంగముగా సల్పునమాజ్ కాదు. ఈ నమాజ్‌లను చాటుగా, ఏకాంతంలో వేరుగా సలుపడం జరుగుతుంది. ఇలాంటి పుణ్య కార్యములను కూడ దైవభీతి గలవారే ఆచరించెదరు. అందుకే ఇలాంటి వారినే అల్లాహ్ తాలా నా దాసులని ప్రకటించును. ఈ దాసుల ద్వారా కూడ కొన్ని సార్లు కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. కాని అవి అలవాటుగా జరుగవు. పైగా ఆ పొరపాట్లను సరిదిద్దుకొనుటకు కూడ వారు ప్రయత్నించెదరు. ఇలాంటి వారిపై చూపునది అల్లాహ్ తాలా యొక్క కరుణాభరిత వ్యవహార మనబడును. ఒకవైపు నమాజ్ సాధారణమైన అంశం కాదని, అన్నింటి కన్న ముందే నమాజ్‌ను గూర్చి లెక్కించబడునని, అందుకే మీరు నమాజ్ వైపు ప్రత్యేక శ్రద్ధను చూపమని హెచ్చరిస్తూనే మరోవైపు మీరు నిష్టాపరతను అవలంభించుతూ, నా దాస్యత్వపు మరియు నా ప్రార్థనల హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించినచో మీరు సల్పిన నవాఫిల్ నమాజ్‌ల పుణ్యములను ఫర్జ్ నమాజ్‌లతో సమానంగా చేస్తూ

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

మిమ్ములను నా క్షమాప్రపూర్ణ దుప్పటితో కప్పి ఉంచుదనని తెలిపెను.

కావున ఎక్కడైతే దీనినొక శుభవార్తగా, దీనినొక క్షమాభిక్షగా ప్రకటిస్తూ అక్కడే అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించుటకు అదనపు (నఫిల్) నమాజులు సలుపవలెనని మనకు ఇందులో సూచించబడెను. అల్లాహ్ తఆలా భీతిని తమ హృదయములో కలిగించుకొని, అతని శుభములను ఆకర్షించుటకు ఒక వైపు ఫర్జ్‌లను చెల్లిస్తూ, తమ ఫర్జ్ లోపాలను భర్తి చేయుటకు మరో వైపు నఫిల్ వైపు కూడ దృష్టి సారించువారే విశ్వాసులన బడుదురు. వీరే స్వచ్ఛమైన రీతిలో అల్లాహ్ తఆలాకు భయడపువారు, నిష్ఠాపరతను పాటించువారు. ఈ నిష్టాపరత వలనే వారు ఇతర సత్కార్యములను కొనసాగించెదరు. ఇతరుల పట్ల వారి హృదయాలు మృదువుగా వ్యవహరించును. పరస్పరం ప్రతీకారం తీర్చుకొనుటకు బదులుగా పరస్పరం క్షమించుకొందురు. దేవుని ప్రేమను పొందుటకై పరస్పరం ప్రేమాభిమానాలతో మసలుకొందురు. వారి హృదయాలు విధేయత భరితముగా ఉండును. ఒకరి కొరకు మరొకరి హృదయంలో త్యాగ స్ఫూర్తి కలుగును. నిజమైన ఆరాధకుడు అన్ని రకాల పుణ్య కార్యములను ఆచరించుటకు ప్రయత్నించును. కావున మనలో ఈ లక్షణాలు ఉన్నాయా? లేవా? అని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

ఒకవేళ ఎవరిలోనైన తమ సోదరుల పట్ల నిజమైన ప్రేమపూర్వక భావాలు లేనిచో అతనిలో నిజమైన నిష్ఠాపరత లేదని అర్థం. సున్నితత్వ హృదయము లేని వారు కూడ తమ స్థితిని గురించి చింతించవలెను. ఏ వ్యక్తి కుటుంబములో అతని భార్యా పిల్లలు ఇబ్బంది పడుచున్నారో అతనిలో కూడ నిష్ఠాపరత లేదని అర్థం. తన భర్త మరియు పిల్లల హక్కులు చెల్లించకుండా గొంతమ్మ కోరికలు కోరునట్టి భార్యలు ఉన్నచో, అట్టి భార్యల హృదయములలో కూడ నిష్ఠాపరత లేదని అర్థం. కనుక అల్లాహ్ తఆలా కొరకు పరస్పర సంబంధాలలో ప్రేమానురాగములతో వ్యవహరించు వారే నిజమైన నిష్ఠాపరత కలిగినవారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. అల్లాహ్ తాలా ప్రళయ దినమున "నా వైభవము, నా గొప్పదనము కొరకు పరస్పరం ఆప్యాయతతో వ్యవహరించు వారెక్కడున్నారు! నేడు నా నీడ తప్ప మరో నీడ లేని రోజున నా కరుణామయ నీడలో వారికి స్థానమిత్తును " అని ప్రకటించును. (సహి ముస్లిం కితాబుల్ బిర్రు , హదీస్ 2566)

కావున ఎవరైతే అల్లాహ్ తాలా కొరకు అతని ఆదేశాలను పాటిస్తూ పరస్పరం ప్రేమాభిమానాలను కల్గి ఉంటారో, వారే అల్లాహ్ ప్రేమను పొందగలరు. ఇతర పదాలలో చెప్పదలచినచో ఎవరైతే పై విధముగా నడుచుకొనరో వారు అల్లాహ్ తాలా కోపతాపాలకు గురిఅవుతారు. కావున మనలో ప్రతి ఒక్కరు తమలో ఈ స్ఫూర్తిని కల్పించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు అని మనము నినాదిస్తాము. ప్రపంచములో నిజమైన రీతిలో ఈ సందేశమును వ్యాపింపజేయుటకు మొదట మనము మన గృహాలలో, మన పరిసరాలలో దీనిని వ్యక్త పరచవలసిన అవసరమున్నది. పైగా ఇది ఎంతటి గొప్ప కార్యమనగా మనం ఎక్కువగా శ్రమించకుండానే కొద్దిపాటిగా శ్రమించినను మనం అల్లాహ్ తాలా కరుణాభరిత దుప్పటి క్రిందికి చేరిన వారమగుదుము. సమాజంలో శాంతి భద్రతలను నెలకొలపాలని, ప్రేమాభిమానాలతో వ్యవహరిస్తూ సోదర బాంధవ్యమును పెంపొందించాలని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక సందర్భాలలో మనకు ఉపదేశించడం జరిగింది. ఆ క్రమములోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. ఒక ముస్లిం మరో ముస్లిమునకు సోదరుడు. అతడు అతనిని హింసించడు, అతనిని ఒంటరిగా వదిలిపెట్టడు. మరల ఇట్లనిరి. తన సోదరుని అవసరాలను తీర్చుటకు ప్రయత్నించు వ్యక్తి అవసరాలను అల్లాహ్ తఆలా తీర్చును. ఒక ముస్లింను ఆపదల నుండి కాపాడిన వ్యక్తిని కూడ అల్లాహ్ తాలా ప్రళయ దినమున ఇతర ఆపదలలోని నుండి కాపాడును. ఒకరి పాపములను కప్పిపుచ్చిన వ్యక్తి పాపములను కూడ అల్లాహ్ తఆలా ప్రళయ దినమున కప్పిపుచ్చును. (సహి బుఖారి , కితాబుల్ ముజాలిమ్,...... హదీస్ 2442).

మొత్తానికి అల్లాహ్ తాలా అనేక మార్గాల ద్వార మనపై తన కరుణను, దయను కురిపిస్తూనే ఉన్నాడు. ఆపై మనలను క్షమించుటకు ద్వారాలు తెరిచి ఉంచాడు. కాని మానవుడే తన అహంతో, అజ్ఞానంతో, మొండి వైఖరితో అల్లాహ్‌కు కోపం వచ్చునట్లు ప్రవర్తిస్తాడు.

ఇది చాలా భయంకరమైన స్థితి, చాలా బాగా ఆలోచించవలసిన అవసరం గలదు. ఈ రోజులలో మనం జల్సాలో పాల్గొని సత్కార్యపు విషయాలను ఆలకించాలి అనే దృక్పథంతో ఇక్కడికి వచ్చినప్పుడు మన ఆలోచనలు, భావాలు పుణ్యము వైపు ఆకర్షిత మవుచున్నప్పుడు మనలలో ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకొంటూ తమ ప్రార్థనల వైపు మరియు అతని దాసుల హక్కులను చెల్లించుట వైపు కూడ దృష్టి సారించవలసిన అవసరం ఎంతైన ఉంది. నిర్మల హృదయము, నిరాడంబరత మరియు విధేయత వాస్తవికతను తప్పక గుర్తించవలసిన అవసరం ఉంది. ఎందుకనగా మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన బైఅత్ ప్రతిజ్ఞలో అన్యారాధన నుండి దూరముంటామని, ఫర్జ్ నమాజులను సలుపుతూ నవాఫిల్ కూడ సలుపుతామని ఒప్పుకోవడమే గాక సాధారణంగా అల్లాహ్ తఆలా సృష్టి అయిన ప్రజలకు, ముస్లిములకు ప్రత్యేకంగా తమ మానసిక కోరికలకు తలొగ్గి ఎలాంటి నష్టము కలిగించమని కూడ బైఅత్ ప్రతిజ్ఞ చేశాము. కేవలం ముసల్మానులకే కాకుండా, జమాఅత్ సభ్యులకే కాకుండా ఎవరికి కూడ ఎలాంటి నష్టమును కల్గించకూడదు. ఈ భావాలను ముందుగా తమ తమ గృహాల నుండి ప్రారంభించి పరస్పరం పంచుకుంటూ, ఆ తరువాత ముసల్మానులకు, ఆ తరువాత సాధారణ ప్రజానికానికి అలా ప్రతి ఒక్కరి కొరకు మన హృదయంలో ప్రేమాభిమానాలు ఉండాలి. మనం పూర్తిగా మన మానసిక కోరికలను త్రుంచి వేయవలెను. తమ క్రింద పని చేయువారి పట్ల సహృదయముతో మెలుగవలెను. మన అలవాట్లను, మన నడవడికను ఎవరైన పరీక్షించ దలచినచో పరీక్షించుకొను విధముగా వ్యవహార శైలి ఉండవలెను. మనం ప్రస్తావించు విధముగా మన ప్రామాణికాలు ఉన్నాయా? లేవా? అని పరీక్షించుకోవాలి. అందుకు అనుగుణముగానే మనం నడుచుకుంటునానమా? లేదా? అని కూడ చూసుకోవాలి. ఒకవేళ మన నడవడిక పై ప్రామాణికమునకు అనుగుణముగా ఉన్నచో, ఇతరులు మన వ్యవహార శైలిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచినచో అప్పుడే మనం నిజమైన విశ్వాసులమని, బైఅత్ హక్కులను చెల్లించువారమని చెప్పుకోగలము. గర్వమును పూర్తిగా వీడి నిరాడంబరత, వినయముతో జీవితమును గడుపుతానని బైఅత్‌లో ఒక నిబంధన గలదు.

ఈ నిరాడంబరత, వినయమును కల్పించుకొనుట జల్సా ఉద్దేశ్యములలో ఒక ఉద్దేశ్యముగా మాత్రమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలుప లేదు. వారు మనతో తీసుకున్న బైఅత్ ప్రతిజ్ఞలో నిరాడంబరత, వినయముతో జీవితమును గడుపుతానని ఒక నిబంధన గలదు. ఈ ప్రతిజ్ఞనను నిర్వర్తించుట మన బాధ్యత. మనము చేసిన బైఅత్ ప్రతిజ్ఞను నెరవేర్చుటకు ప్రయత్నించుటయే సత్యము వైపు అడుగు వేయుట అనబడును. కావున బైఅత్ నిబంధనలను పదే పదే చదువుతూ ఉండాలి. ఆపై మనం నిజాయితితో వాటిని ఆచరిస్తున్నామా అని పరిశీలించుకోవాలి. అందుకు అనుగుణముగా జీవించుటకు ప్రయత్నించాలి. అలా కానిచో ప్రపంచ సంస్కరణ చేయుదుమని మనం

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

పలుకడము అసత్యమగును. అందుకే ముందుగా మనలను మనమే చక్కదిద్దుకోవాలి. అలా కానిచో మనం కూడ మాట్లాడినవి ఆచరించని వారిలో జాబితాలోనే చేరుదుము. ఇలాంటి వారిని అల్లాహ్ తాలా అయిష్ట పడును. అప్పుడు మన కర్మలు మన సత్యానికి ప్రతీకగా నిలుచటకు బదులుగా మనం అసత్యులమని సాక్షమిచ్చును. అలా మన మాటలు, ఆచరణలు రెండు ఒకదానికొకటి భిన్నముగా ఉన్నచో మన ధార్మిక సేవాభావం, అందుకు ప్రయత్నించడం వంటివన్ని నిరార్థకమవును.


నిశ్చయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు సత్యవంతులు. వారి ప్రకటణ కూడ సత్యమైనదే. అల్లాహ్ తాలా కూడ నిశ్చయముగా వారితో విజయము నొసంగెదనని వ్రాగ్దానం చేశాడు. నిశ్చయముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సత్యవంతుల సమాజంను అనుగ్రహిస్తానని వాగ్దానం చేశాడు. కావున ఒకవేళ మన స్థితిగతులు అందుకు అనుగుణముగా లేనిచో మనం వారి పరంపరకు చేయుత నిచ్చు వారిలో పరిగణింప బడము. కావున బైఅత్ శుభములను పొందుటకు మన స్థితిగతులను పరిశీలించుకోవలసిన అవసరం ఎంతైన ఉన్నది. వారు ప్రస్తావించిన జల్సా ముఖ్యోద్ధేశములను గూర్చి అధ్యాయణం చేయవలసి యున్నది. అదృష్టం కొద్ది ఈ జల్సా నిర్వాహణ మూడు రోజులలో మనలను మనమే పరిశీలించుకొను అద్భుత అవకాశం గలదు. ఈ మూడు రోజులలో ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. అనవసర విషయాలతో సమయం వృధా చేయుటకు బదులు దుఆ, అస్తఘ్ఫిరుల్లాహ్, దురూద్ షరీఫ్‌ల పఠణం వైపు అధిక శ్రద్ధ కనబర్చవలసిన అవసరం గలదు. అప్పుడే మనం ఈ జల్సాల నుండి సరైన ప్రయోజనాన్ని పొందగలము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ఉపదేశించారు.

“ఈ సంఘములో ప్రవేశించి నన్ను ఆధ్యాత్మిక గురువుగా భావించువారందరు అనగా నా జమాఅత్ మొత్తం ఈ ఉపదేశమును శ్రద్ధగా వినవలెను. వారు సత్యము, పుణ్యము, నిష్కాపరతల గొప్ప ప్రామాణికముల స్థాయికి చేరుకోవలెను. ఎలాంటి పీడనము, అశాంతి, దుష్కర్మలు వారి దరి చేరకూడదు.” ఇదే ధార్మికత యొక్క ప్రామాణికము.ఎలాంటి చెడు అలవాట్లు వారిలో ఉండకూడదు. మరల ఇట్లనిరి. “ వారు ఐదు పూటల నమాజ్‌కు కట్టుబడి వుండవలెను. వారు అబద్ధమాడకూడదు, నోటితో ఎవరిని బాధించకూడదు. ఇబ్బంధి కల్గించకూడదు. వారెలాంటి దుష్టత్వములకు పాల్పడకూడదు. వారు తమ హృదయాలలో దౌర్జన్యము, హింస, అశాంతి, కుట్రపూరిత ఆలోచనలకు చోటివ్వకూడదు. వారు అన్ని రకాల తప్పుల నుండి, శిక్షల నుండి అనగా పాపములు, నేరములు, చేయకూడని, మాట్లాడకూడని వాటి నుండి, అన్ని తుచ్ఛ కోరికలు, అనవసర పనుల నుండి దూరముండవలెను. పవిత్ర హృదయము, నిస్వార్థ, వినమ్ర, విధేయము గల అల్లాహ్ తఆలా దాసులుగా మారండి. ” అనగా వారి హృదయాలు పవిత్రముగా ఉండాలి. వారు ఎప్పుడు కూడ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడకూడదు. ఎల్లప్పుడు ఉధార స్వభావంనుకల్గి ఉండాలి. వారిలో విధేయత ఉంటుంది. ఎలాంటి విషపూరిత విషయములు వారిలో వుండకూడదు. ప్రజలందరి సానుభూతి వారి నియమము కావలెను. అల్లాహ్ తఆలాతో భయపడవలెను, తమ నాలుకలు, తమ చేతులు, తమ హృదయ కోరికలను అన్ని రకాల అపవిత్ర, పీడనము కలిగించు పద్ధతులు, అవినీతి నుండి దూరముగా ఉంచవలెను. ఐదు పూటల నమాజులను క్రమం తప్పకుండా సలుపవలెను. హింస, దౌర్జన్యము, అవినీతి, లంచము, హక్కుల ఉల్లంఘన, అనవసరముగా పక్షపాతమును ప్రదర్శించుట వంటివాటి నుండి దూరముండ వలెను. ప్రజల హక్కులను కాలరాయకూడదు, తప్పుడు వత్తాసు పలకడం వంటివి చేయకూడదు. ఇతరలకు నష్టంను చేకూర్చునట్లుగా వ్యవహరించకూడదు. వీటన్నింటి నుండి దూరముండ వలెను. దుష్ట సంగములో కూర్చొనకూడదు. చెడు స్నేహాలు చేయకూడదు. యువకులు, పిల్లలు గల తల్లి దండ్రులు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా తమ పిల్లలు చెడు స్నేహాలకు అలవాటు పడకుండా చూసుకోవలెను. ఒకవేళ చెడు స్నేహాలకు అలవాటు పడినచో వారు కూడ చెడ్డవారిగానే తయారవుతారు. కొన్ని సందర్భాలలో స్నేహితులు మంచివారా? చెడ్డవారా? అనే విషయం త్వరగా బయటపడదు. కాని ఒకవేళ తరువాత బయట పడినచో అనగా స్నేహితులు, సహ విద్యార్థులు, మిత్రులు దేవుని ఆదేశాలను పాటించరని, లేదా నమాజ్‌లను సల్పరని, దౌర్జన్య స్వభావం గలవారని, దుష్టగుణాలు గలవారని, చెడు మార్గాలను త్రొక్కువారని తెలిసినచో మీ పిల్లలను, యువకులను వారి నుండి దూరముగా ఉంచవలెను. వారి నుండి సత్సంబంధాలను అంతమొందించాలి. అహ్మదీయులు ఎల్లప్పుడు ఒక మంచి సమాజీకులుగా, మంచి తోటివారిగా ఉండవలెను.

మరల ఇట్లనిరి. భయంకర వ్యక్తుల నుండి దూరముండుము. ఏ జాతి, ఏ వర్గపు వ్యక్తికి నష్టము కలిగించుటకు సంకల్పించకుము. ఎవరికి నష్టము కల్గించకూడదు, వారు ఏ ధర్మానికి చెందిన వారైనను, ఏ కులానికి చెందిన వారైనను, ఏ తెగకు చెందిన వారైనను మీ నుండి వారికి ఎలాంటి నష్టము కలుగకూడదు. ప్రతి ఒక్కరి కొరకు నిజమైన ఉపదేశకునిగా మారుము. ఒకవేళ ఉపదేశకునిగా మారదలచినచో నిజమైన ఉపదేశము లనివ్వుము. సత్యవంతుల వలే ఉపదేశములివ్వుము. అనగా మీ వాక్కులు, కర్మలు రెండు ఒకదానికొకటి అనుగుణముగా ఉండవలెను. అందులో ఎలాంటి పక్షపాతము ఉండకూడదు. మరల ఇట్లనిరి. దుర్జనులు, దుస్స్వాభావికులు, అశాంతి, దుష్కర్మలకు పాల్పడు వారిని మీ సమావేశములలో రానివ్వకుము. వారు మీ గృహములలో కూడ వుండకూడదు. ఎందుకనగా వారి వలన మీకు నష్టము కలుగవచ్చును. ఈ ఉపదేశములను పాటించుట నా జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి కర్తవ్యము. మీ సమావేశాలలో ఎలాంటి అపవిత్రమైన, హేళన చేయునట్టి, హాస్యస్పద సంభాషణలు ఉండకూడదు. పవిత్ర హృదయము, స్వచ్ఛ స్వభావము, మంచి ఆలోచనలతో భూమండలంపై నడుచుకొనుము. ఎవరిపై కూడ అధర్మబద్ధమైన దాడులు చేయకుము. మీ మనోవాంచలను అదుపులో పెట్టుకొనుము. ఏదేని ధర్మమును గూర్చి చర్చించునప్పుడు మృదువుగా, మర్యాదగా చర్చించుము. ఎవరైన మూర్ఖముగా ప్రవర్తించినచో వారికి సలాంలు తెల్పి అట్టి సమావేశాల నుండి బయటికి రమ్ము. అల్లాహ్ తాలా మిమ్ములను ప్రపంచమంతటికి పుణ్యము, సత్కార్యములో ఆదర్శవంతులుగా నిలుపదలచెను. కనుక మీరు చైతన్యవంతులు కావలెను. నిజమైన పవిత్ర మనస్సులు, నిరాడంబరులు, వినయులు, విధేయులుగా మారండి. మీరు ఐదు పూటల నమాజ్, ప్రవర్తనల వలన గుర్తించబడుదురు. దుష్ట స్వభావికులు సన్మార్గముపై నిలువలేరు.

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 46-48, ప్రకటణ సంఖ్య 188)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ హక్కు చెల్లించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! వారి ఉపదేశములు, ఆశయములను పూర్తి చేయువారమగుదుము గాక! ఈ జల్స ద్వారా అత్యధికంగా ప్రయోజనము పొందుతూ తమ ధార్మిక, ఆధ్యాత్మిక, విద్యాపరమైన స్థితిని చక్కదిద్దుకొను వారమగుదుము గాక! అనంతరం ఈ పుణ్యములు మనలో శాశ్వతంగా కొనసాగవలెను. (ఆమీన్).





(2వ పేజి తరువాత చదువుము)

(వారి న్యాయస్థానంలోనే పని చేసేవారు) వారి ఇంటికి వెళ్ళగానే' మీ మిర్జా సాహెబ్ రానివ్వలేదా మున్షీజీ 'అని మేజిస్ట్రేట్ గారన్నారు. మరియు వారి ఆజ్ఞే ముఖ్యమన్నారు. హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) నేను రాలేనని వ్రాయమనగానే ఆ పదాలనే వ్రాసి మేజిస్ట్రేట్‌కు పంపినారు. ఇది మున్షీజీ అభిమానానికి నిదర్శణమని' ఈ విషయాన్ని మియా అతాఉల్లాహ్ సాహెబ్ చాలా ఉద్వేగం తో తెలిపినారు.

హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర.జి) ఇట్లు తెల్పుతున్నారు: వీరు చూపిన ఉన్నత ప్రేమాభిమాన నిర్వచనముల వల్ల మనం గత సమూహాల ముందు తల దించుకోవలసిన అవసరం లేదు. మన జమాత్ సభ్యులలో ఎన్ని బలహీనతలు, అలసత్వాలున్నప్పటికీ, హజ్రత్ మూసా (అ.స) అనుచరులు మన ముందు తమ ఆదర్శాణ్ణి చూపినచో వారికి ఈ సమూహపు ఆచరణను చూపవచ్చు. మరియు హజ్రత్ ఈసా (అ.స) అనుచరులు ప్రళయ దినాన తమ ఉత్తమ కర్మలను చూపినచో, మనము వారి ముందు ఈ సహబాలను నిలుపవచ్చు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివ సల్లం తెలిపినట్లు 'నా, మరియు మహ్దీ సమూహములో ఎలాంటి తేడా ఉంటుదో తెలుపలేను అన్నది' ఇటువంటి వారిని గూర్చే. వీరు కూడ హజ్రత్ అబూబకర్ (ర.జి), హజ్రత్ ఉమర్ (ర.జి), హజ్రత్ ఉస్మాన్ (ర.జి), హజ్రత్ అలీ (ర.జి) మరియు మిగతా సహబా రజియల్లాహు అన్‌హుమ్‌ల వలె నిత్యం త్యాగాలు చేయువారు. మరియు అల్లాహ్ మార్గంలో సర్వ ఆపదలను భరించుటకు సదా సిద్ధంగా ఉన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ (ర.జి)కు అల్లాహుయే స్వయంగా జమాత్‌లో ప్రత్యేక స్థానాన్ని, గౌరవాన్ని కల్పించి నందున నేను వారిని పేరుతో ప్రస్థావించలేదు. వారి త్యాగ గాధలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. వీరు ఖాదియాన్ వచ్చిన సమయంలో, వారు బేరాహ్‌లో వైద్యశాల తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. పని చాలా బాగుండేది. వారు తిరిగి వెళ్ళుటకు హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ను అనుమతి కోరగా ఏం వెళతారు, ఇక్కడే ఉండండి అన్నారు. ఆపై ప్రధమ ఖలీఫ (ర.జి) స్వయంగా సామాగ్రి తీసుకురావడానికి కూడా వెళ్ళలేదు. మరో వ్యక్తిని పంపి బేరాహ్ నుండి తన సామాగ్రిని తెప్పించు కున్నారు. అల్లాహ్‌తాలా ఆస్థానంలో ఇట్టి త్యాగాలే జమాత్‌కు విశిష్టతను కల్పిస్తాయి. ఇటు వంటి స్థానాన్ని పొందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. కపట విశ్వాసము పనికి రాదు. విశ్వసనీయత, ప్రేమాభిమానం గల విశ్వాసమే మానవునికి పనిచేస్తుంది. కపటుడి ప్రేమాభిమాన ప్రకటణలన్నీ వృధాయే. ఎందుకనగా! వారు సత్యాన్ని వివేక నేత్రంతోనే తప్ప హృదయ దృష్టితో చూడలేదు. కాని ఎవరైతే అల్లాహ్‌చిహ్నాలను, నిదర్శనాలను తమ హృదయ నేత్రంతో చూస్తారో వారిని ఎవరు మోసం చేయలేరు. ఎందుకనగా! మెదడు నుండి తత్వము, హృదయము నుండి ప్రేమాభిమానము జనిస్తుంది.

(సేకరణ: అల్- ఫజల్-28 ఆగష్టు 1941 పుటలు 6-7 సంపుటి 29 నెంబర్ 196)

అల్లాహ్‌తాలా మనకు ఈకాలపు ఇమామ్‌ను హృదయ నేత్రంతో విశ్వసించి, దాని పై ఎల్లప్పుడు స్థిరత్వాన్ని ప్రదర్శించు భాగ్యాన్ని ప్రసాదించుగాక! మరియు సదా అల్లాహ్ చిహ్నాలను గుర్తించు వారము కావాలి. మనం శైతాన్ చేతుల్లో మోసపోకూడదు.

జుమఅ నమాజ్ తర్వాత ఒక దర్వేష్ సోదరుని పరోక్ష జనాజ చదివిస్తాను. గౌ॥ చౌదరీ నవాబుద్దీన్ సాహెబ్ కుమారుడు-గౌ॥ మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ సాహెబ్ ప్రభాకర్ గారు 94సంవత్సరాల వయసులో 28-7-2015న మరణించినారు. 'ఇన్నలిల్లాహి వఇన్న ఇలైహిరాజిఊన్' ( మేము అల్లాహ్ వారమే, అతని వైపే తిరిగి వెళతాము) వీరు లాయల్‌పూర్ వద్ద ఒక గ్రామంలో జన్మించారు (దీనినే నేడు ఫైసలాబాద్ అంటారు). వీరు జన్మత: అహ్మదియులు. 1936లో తన 15వ ఏటనే ఖాదియాన్‌ను సందర్శించారు. మస్జిద్ ముబారక్ పైన హజ్రత్ ఖలీఫతుల్ మసిహ్(ద్వితీయ ఖలీఫ) 2 ప్రశ్నోత్తరాల సమావేశములో పాల్గొని, తిరిగి వెళ్ళుటకు ప్రయాణ ఖర్చులు లేకపోవటంతో ఖాదియాన్ నుండి అమృత్‌సర్ అక్కడి నుండి లాహోర్ వరకు 95కిలోమీటర్లు నడిచి వెళ్ళినారు. తన 19వ ఏటనే వసియ్యత్ చేసినారు. తహ్‌రీకె జదీద్‌లో చేరు వ్యవధి డిసెంబరు 1936తో ముగియడంతో 1937లో హజ్రత్ ఖలీఫతుల్ మసిహ్(ద్వితీయ ఖలీఫ) 2కు ఇట్లు వ్రాసినారు. అప్పుడు నేను విధ్యార్ధిని కాని ఇప్పుడు సంపాదిస్తున్నాను. హజ్రత్ ఖలీఫతుల్ మసిహ్(ద్వితీయ ఖలీఫ) 2వీరికి మరియు వీరితోపాటు అనేక మందిని అనుమతించారు. వీరు సింధ్‌లో జమాత్ భూములపై కూడ పని చేసినారు. 1947లో తన జీవితాన్ని (జమాత్)కు అంకితంచేసి, ఖాదియాన్ వచ్చిరి. అదే సంవత్సరం దేశ విభజన జరిగినందున దర్వేషుగా సేవచేయుభాగ్యము లభించింది. తన దర్వేషి కాలాన్ని సహనము, విశ్వసనీయత, కృతజ్ఞతాభావంతో గడిపిరి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ ముబల్లిఘ్‌గా అల్లాహ్‌వైపు ఆహ్వాన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించినారు. అక్కడి నుండి ఖాదియాన్ తిరిగి వచ్చిన పిదప తాలీముల్ ఇస్లాం పాఠశాలలో, అహ్మదియ్య మదర్సాలో బోధకునిగా సేవలందించారు. నజారత్ దావత్ వ తబ్లీఘ్ క్రింద మూడు సంవత్సరాలు హిందీ విధ్యనభ్యసించి, రతన్, భూషన్, ప్రభాకర్ లలో పట్టభద్రులైనారు. వేదాలు, బైబిల్, భగవత్‌గీత మరియు గురుగ్రంథ్ సాహెబ్‌లను అధ్యాయనం చేసినారు. హిందూ, సిక్కు, క్రైస్తవ ధర్మాలపై విశ్లేషణాత్మక వ్యాసాలు వ్రాసినారు. మరియు ఖుర్‌ఆన్ కరీమ్‌ను హిందీలోకి అనువాదించు భాగ్యాన్ని సైతం పొందినారు. దేశ విభజన తర్వాత బదర్ వార పత్రిక ఖాదియాన్ 1952లో మళ్ళి ప్రారంభమైననాటి నుండి 2003 వరకు తన వ్యాసాలను అందించినారు. ఇది 60సం॥ల సుదీర్ఘకాలం పాటు సాగింది. వారి పుస్తకం "హూకూమతే వక్త్ అవుర్ అహ్మదీ ముసల్మాన్"1963లో నజారత్ దావత్ వ తబ్లీఘ్ శాఖ ఆధ్వర్యంలో ప్రచురితమై ప్రాచుర్యాన్ని పొందింది. చాలా గొప్ప, గొప్ప వ్యాసాలను, పద్యాలను వ్రాసేవారు. వాటిని హజ్రత్ ఖలీఫతుల్ మసిహ్(నాల్గవ ఖలీఫ)4 చాలా ప్రశంసించిరి. విజ్ఞాన వ్యాసాలు వ్రాసేవారు. స్వయంగా పని చేసుకునేవారు. ఎవరితో ఏ సహాయం తీసుకునేవారు కాదు. తీవ్ర అనారోగ్యంలోను మస్జిద్‌లోనే నమాజ్ చేసేవారు. వీరికి సత్య స్వప్నాలు వచ్చేవి, వాటిని ఖలీఫాలకు సైతం వ్రాసి పంపేవారు. తన మరణం గూర్చి నెలరోజుల ముందే చిన్న కుమారుడు ఇబ్రాహీమ్ కు తెలిపిరి. వారం క్రితం గుర్తుచేసిరి. వీరు రెండు వివాహాలు చేసుకున్నారు. మొదటి వివాహం 1944లో గౌ॥ ఆలమ్ బీబీ సాహబాతో జరిగింది. వీరితో ఒక కుమారుడు కలిగెను. వారిప్పుడు పాకిస్తాన్‌లో ఉంటున్నారు. రెండవ వివాహం 1956లో కర్ణాటక- హూబ్లీ వాసి అబ్దురజ్జాక్ కుమార్తె ఆయిషా బేగం సాహెబాతో జరిగింది. అల్లాహ్ తాలా ఈమెతో అయిదుగురు కుమారులను, ముగ్గురు కుమార్తెలను ప్రసాధించినాడు. వీరి కుమారులు ఇస్రాయిల్ అహ్మద్, క్రిషన్ అహ్మద్, ఇబ్రాహీమ్ అహ్మద్. అల్లులు షకీల్ అహ్మద్, మహ్మూద్ అహ్మద్‌లు జమాత్ సేవ చేస్తున్నారు. అల్లాహ్ తాలా కీ॥శే॥లకు ఉన్నత స్థానాన్ని కల్పించి, వారి సంతానాన్ని మరియు వారసులను జమాత్, ఖిలాఫత్‌తో ముడిపడి ఉండే భాగ్యాన్ని ప్రసాధించుగాకా! (ఆమీన్) ✿✿✿✿✿

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 126వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

## హాలేండ్, జర్మని పర్యటనలో అల్లాహ్ తాలా సహాయ, శక్తి సంకేతములు

ప్రతి ప్రయాణములో అల్లాహ్ తాలా తన సహాయ, శక్తి సంకేతములను చూపుచున్నాడు. కొన్ని జమాఅత్ పలు కార్యక్రమాలను నిర్వహించుటలో అనుభవము కలిగియుండవని కొన్ని సార్లు కలత కలుగను. జమాఅత్ స్వంత కార్యక్రమాలు కానటువంటి పలు కార్యక్రమాలను కూడ నిర్వహించును. ఇతరులతో కలిసి యుండును. ఇతరులతో కలిసిన కార్యక్రమాలను వారి సాధనముల ద్వారా ప్రచారము కూడ చేయవలసివచ్చునను విషయము విధితమే. కనుక జమాఅత్ వ్యతిరేకులు ఏదైనా కుట్ర పన్ని ఆటంకము కలిగించవచ్చునని ఆందోళన కూడ కలుగును. మరో విషయమేమనగా ఏదో ఒక రకంగా కార్యక్రమము స్థాయికి తగ్గట్లు లేనిచో శత్రువులు అవహేళన చేయుదురు. సారాంశమేమనగా అనేక విధాలుగా ఆందోళన ఏర్పడును. అల్లాహ్ తఆలా తన సహాయ, సహాకార దృశ్యములను చూపుచున్న విషయమునకు మనము కృతజ్ఞతలు తెలుపలేము. ఆ దృశ్యములను చూచి మానవుడు ఆశ్చర్యపడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా వాగ్దానములు ప్రతి సారి ఒక క్రొత్త రంగు చూపును. అవి కార్యక్రమమును ఎలా తీర్చిదిద్దునగా మనము ఆలోచనలో పడిపోవుదుము. నిర్వహకులు కూడ మనము ఇంత మంచి కార్యక్రమము నిర్వహించినామా అని ఆలోచనలో పడిపోవుదురు. దీనిని ఇతరులు ఇంతగా ప్రశంసించుచున్నారు. కేవలము బాహ్య ప్రశంసయే కాదు, ఇతరుల, అతిథుల, వచ్చిన అతిథుల భావములు హృదయపూర్వకముగా వెలువడును. వారు తెలుపుచున్న విషయములు వారి హృదయము నుండి వెలువడుచున్నవని వారి కనులు తెలుపును, వారి ముఖములు సూచించును. ఈ విషయములను చూచి అల్లాహ్ తఆలా కప్పిపుచ్చి కార్యక్రమమును విజయవంతము చేసినాడని మానవుడు మరల దైవ ప్రశంసలతో మునిగి తేలును.

కొద్ది రోజుల క్రితం నేను హాలేండ్, జర్మని పర్యటనలో యుంటిని. అల్లాహ్ తఆలా కృపానుసారము జర్మనిలో ఎంతో అనుభవపూర్వక జమాఅత్ యున్నది. అక్కడ జమాఅత్ సభ్యులకు ప్రతి శ్రేణితో సంబంధములు గలవు. మీడియాతో వారికి మంచి పరిచయం గలదు. చాలా విస్తృతమైన కవరేజ్ ఇచ్చును. కొన్ని దిన పత్రికలు లేదా ఇతర మీడియా జమాఅత్ అభివృద్ధిని చూచి జమాఅత్ గురించి ప్రతికూల వార్తలు కూడ వ్రాయును. ఆసియా సంతతికి చెందిన పలువురు రాజకీయ నాయకులు చౌక ఖ్యాతి కొరకు జమాఅత్‌నకు వ్యతిరేకంగా అడపా దడపా కార్యక్రమాలు చేపడుదురు. కాని సాధారణముగా జర్మని రాజకీయ నాయకులు, విద్యావంతుల శ్రేణి కూడ, జర్మని ప్రజలు కూడ ఏదో ఒక రకంగా జమాఅత్ గురించి తెలిసినవారు జమాఅత్ పట్ల సదభిప్రాయములే కలిగియుందురు. అందుకే వారికి ఇస్లాం నిజమైన చిత్రము కనిపించుచున్నది. జర్మనిలో వివిధ కార్యక్రమాలు చేపట్టి అహ్మదీయులు చేయుచున్న కార్యక్రమాల వలన ఇస్లాం, అహ్మదియ్యత్ పరిచయమునకు ఒక కారణమగుచున్నది. కొన్ని సార్లు జమాఅతేతర కార్యక్రమాలు కూడ జరుగును. కాని హాలేండ్‌లో జమాఅత్ కూడ చిన్నదే. మీడియా ద్వారా ఇస్లాం, అహ్మదియ్యత్ పరిచయము విస్తృత రూపంలో అయ్యేంత విధముగా ఇప్పటి వరకు క్రిమాశీలక కృషి కూడ చేయలేదు. జమాఅత్‌ను తెలుసుకునే లేదా జమాఅత్‌ను ఇస్లాం ప్రతినిధిగా భావించేంత స్థాయిలో వారికి పార్లమెంటు సభ్యులతో, విద్యావంతుల శ్రేణితో, రాజకీయ నిపుణులతో సంప్రదింపులు కూడ లేవు. మన కేంద్రమున్న నన్‌స్పీట్ ప్రాంత ఒక పార్లమెంట్ సభ్యునితో 2, 3 సం॥ల క్రితం జమాఅత్ పరిచయమైనది. హాలేండ్‌లోని ఒక సభలో వారు నన్ను కూడ కలిసియుండిరి. అల్లాహ్ తఆలా వారి ద్వారా హాలేండ్ పార్లమెంట్ హాల్‌లో ఒక వేడుకను నిర్వహించే అవకాశము కల్పించెను. ఈ లోక్‌సభ సభ్యులు ఈ రోజులలో హాలేండ్ లోక్ సభ విదేశి వ్యవహారాల కమిటి తాత్కాలిక అధ్యక్షులుగా యుండిరి లేదా యున్నారు. వారి సహాకారముతో విదేశి వ్యవహారాల కమిటి లోక్ సభలోని ఒక హాల్‌లో ఒక కార్యక్రమము నిర్వహించెను. ఇలా ఒక కార్యక్రమము నిర్వహించబడుచున్నది. కనుక మీరక్కడికి రాగలరని నాకు అమీర్ గారు వ్రాసిరి. జమాఅత్ పరిచయం ఎక్కువ ఆ దేశములో లేనందున ప్రజలు రారు, వచ్చినా అతి కొద్ది మంది యుందురని నేను భావించితిని. హాలేండ్ జమాఅత్ స్థితిని దృష్టి యందుంచుకొన్నచో అల్లాహ్ తఆలా అనుగ్రహముతో నా దృష్టిలో చాలా మంచి వేడుక జరిగినది.

ఈ వేడుకలో 89 మంది మేధావులు పాల్గొన్నారు. వీరిలో డచ్ పార్లమెంట్ సభ్యులతో పాటు స్పెయిన్, ఐర్ల్యాండ్, స్వీడన్, క్రోషియా, మోంటి నెగ్రో, అల్బానియా, ఫ్రాన్స్, స్విట్జర్ల్యాండ్, బెల్జియమ్, జర్మనీ, ఇండియా, ఫిల్పాయిన్, డెన్మార్క్, సైప్రస్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు, అంబాసిడర్లు (ప్రభుత్వ దూతలు), మరికొందరు ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రతినిధులు కూడ పాల్గొని యుండిరి. నేను చెప్పినట్లు జర్మనీ జమాఅత్‌నకు అధిక ప్రాంతములలో ఉన్నత స్థాయి వ్యక్తులతో సత్సంబంధములు గలవు. కాని ఇప్పటి వరకు వారు ఈ స్థాయి కార్యక్రమమును నిర్వహించలేక పోయిరి. కార్యక్రమము నిర్వహించక పోవడానికి ఒక కారణము జర్మనీ పెద్ద దేశము కావడం, హాలేండ్ దానిని పోల్చినచో చిన్న దేశం కావడం కూడ కావచ్చును. హాలేండ్ జమాఅత్ వేసిన అడుగు అనగా సత్సంబంధములు, దిన పత్రికలతో సంప్రదింపులు, మీడియాతో సంప్రదింపులు ఇక ముందు కూడ వీటిని మరింత పెంచుతారని, ఇప్పటికి చేసిన కార్యమును అంతిమముగా భావించరని నేను ఆశించుచున్నాను.

పార్లమెంట్ హౌజ్‌లో జరిగిన వేడుకలో ఇస్లాం బోధన, ప్రస్తుత పరిస్థితుల గురించి గల సమస్యలను సంక్షిప్తముగా నేను 18, 20 ని॥ల పాటు ప్రస్తావించితిని. సామాన్యముగా ఇస్లాం బోధన పేరుతో, పవిత్ర ఖుర్ఆన్ పేరుతో ఏమైనా నేను చెప్పగా ప్రజల అనేక ప్రశ్నలకు సమాధానములు లభించినాయని భావింతురు, వ్యక్తపరచుదురు కూడ. కాని ఈ వేడుకలో వివిధ పార్టీలకు చెందిన ముగ్గురు, నలుగురు లోక్ సభ సభ్యులు మేమిప్పుడు ప్రశ్నలు కూడ చేయదలచినామని అనిరి. సంతృప్తి కలుగనిచో సరే ప్రశ్నలు వేయగలరని నేనన్నాను. అందుకు వారు కొన్ని ప్రశ్నలు చేసిరి. ఫలితముగా ఆయా మాటలనే మరల చెప్పడం తప్ప మరేమి లేకుండెను. నవూజుబిల్లాహ్ ఇస్లాం బోధన సరియైనది కాదని నాతో అనిపించదలచిరని లేదా నేనే ఏదో ఒక సందర్భమున అందునని తద్వారా ఇస్లాంను విమర్శించుటకు అవకాశము లభించునని వారు ఆశించినట్లు అనిపించుచుండెను. ఇతర దేశముల నుండి వచ్చిన ఇతర లోక్ సభ సభ్యులు కూడ ఈ విషయమును గ్రహించిరి. ఈ ఒక్కరిద్దరి వ్యవహారము భావ్యము కాదని తరువాత వారు వ్యక్తపరచిరి కూడ. అంతే కాక ఈ కార్యక్రమమును తిలకించుచున్న లేదా అక్కడ కూర్చున్న పలువురు డచ్ నివాసులు కూడ ఈ విషయము పట్ల అసంతృప్తి, తమ పశ్చత్తాపమును వ్యక్తపరచిరి. కాని ఏది ఏమైనప్పటికి దీనితో మనకెలాంటి ఇబ్బంది లేదు. నాకు కోపము కలిగించాలని వారు భావించి యుండవచ్చును. కాని ఇటువంటి సహనము నాకు అధికముగా ఇచ్చినందున ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహమే. వారిలో కూడ ఒకరికి ఈ విషయము అర్థమైనట్లు అనిపించినది. ఎందుకనగా నాతో ఫోటో దిగుటకు వచ్చినప్పుడు నా ప్రశ్నలు సరియైనవి కానిచో అందుకు నేను పశ్చత్తాపము కోరుచున్నాని అనిరి. ఈ కార్యక్రమ వివరాలు చాలా సుదీర్ఘమైనవి. ఎమ్.టి.ఏ.పై కూడ మీరు వినియుండవచ్చును. చూచినరు కావచ్చును లేదా చదవండి. ఇప్పుడు ఇదంతా ప్రస్తావించడం అసాధ్యమగును. ఈ కార్యక్రమములో పాల్గొనిన అతిథులు, కార్యక్రమమును వినిన ఇతరులపై ఇస్లాం బోధన గురించి మంచి ప్రభావము పడినది. ఫలానా ప్రశ్నకు ఈ విధముగా సమాధానమిచ్చి యుండినచో బాగుండుననే ఆలోచన కొన్ని సార్లు కలుగును. కాని అల్లాహ్ తఆలా ఏవిధముగా కరుణించెననగా ఇవ్వబడిన సమాధానములే ఇతరులపై మంచి ప్రభావము వేసినవి. ఇటువంటి ప్రశ్నలకు మెరుగైన రీతిలోనే సమాధానములు ఇచ్చినారని వారు కూడ వ్యక్తపరచిరి. ఇది అల్లాహ్ తఆలా కార్యము. అందుకే అతడు హృదయములను ఆవహించి గౌరవ ప్రభావము వేయును. మానవ ప్రయత్నములు ఏమియు చేయలేవు. ఈ కార్యక్రమము ఏర్పాటగుట స్వయముగా అల్లాహ్ తఆలా అనుగ్రహమే. ఒకరి ప్రయత్నముతో ఇది సంభవించినది లేదా జమాఅత్ కృషితో జరిగినది, ఒక వ్యక్తి ప్రయత్నముతో జరిగినదని హాలేండ్ జమాఅత్ అన్నచో పొరపాటగును. ఇది ఎలా సాధ్యమైనదో మాకు అర్థం కాలేదని వారిలో అనేకులందరుని నేను భావించుచున్నాను. ఈ కార్యక్రమము నిర్వహకులైన పార్లమెంట్ సభ్యులు ఇది ఉన్నత శ్రేణిదనుట గురించి తరువాత మన ఒక అహ్మదీయునితో ఇట్లనిరి. దీని అధిక కవరేజ్ మీడియాలో కావలసియుండెను. వాస్తవానికి మన దృష్టిలో చాలా అయినది. కాని వారి దృష్టిలో ఇంకా కావలసి యుండెను. దేశ ప్రజలకు ఇస్లాం సరియైన బోధన తెలియటకు పత్రికల మొదటి పుట హెడ్డింగ్ కావలసి యుండెను. కావలసినంత కాలేదని, నాకు సంతృప్తి కలుగలేదని వారనిరి.

వారే తమ అభిప్రాయమును వెల్లడించుచు ఇట్లు కూడ అనిరి. ఈ వేడుకను నిర్వహించిన పార్లమెంట్ సభ్యునితో ఇతర పార్లమెంట్ సభ్యులు నీవెలా ఈ వేడుకను నిర్వహించితివని అడిగిరి. (ఇంత చిన్న జమాఅత్ కార్యక్రమము పార్లమెంట్ హౌజ్‌లో ఎలా నిర్వహింతురని స్వపక్షము వారే కాక ఇతరుల దృష్టిలో కూడ ఇది చాలా కష్టతరమైన పని.) హాజరీ కోణంలో, ప్రస్తావించబడిన అంశము పరంగా ఈ వేడుక నా అంచనా కంటే చాలా విజయవంతమైనదని ఈ పార్లమెంట్ సభ్యులు అభిప్రాయపడిరి. ఇంకా ఇట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ తమ సందేశమును చాలా ప్రభావిత రూపంలో ఇచ్చినందున ఇప్పుడు దీని గొప్ప ఫలితములు వెలువడును. ఇస్లాం శాంతియుత ముఖమును చూడవలసిన హక్కు హాలేండ్ ప్రజలకు గలదు. వీరికీ సందేశము

అవసరమున్నది. ఖలీఫతుల్ మసీహ్‌తో పార్లమెంట్ ఈ వేడుక మొదటి అడుగు. ఇక ముందు మేము ఇటువంటి మరిన్ని కార్యక్రమములను నిర్వహింతుము.

ఇస్లాం నిజమైన బోధన ముఖమును చూపినందుకు ఇతర చాలా గౌ॥ అతిథులు కృతజ్ఞతలు తెలిపిరి. హాలేండ్ మాజీ రక్షణ మంత్రి కూడ ఈ వేడుకలో పాల్గొనిరి. వేడుక తరువాత కూడ నా వద్ద చాలా సమయము వరకు కూర్చొని మాట్లాడిరి. వారు తమ అభిప్రాయములను వ్యక్తపరచుచు ఇట్లనిరి. మీ సందేశముతో ఇస్లాం నిజమైన ముఖము చూచుటకు అవకాశము లభించినది. ప్రజల హృదయము నుండి ఇస్లాం భయము తొలగిపోవుటకు మీరు పదే పదే హాలేండ్ రావలెనని నా కోరిక. పార్లమెంట్ కమిటి ప్రశ్నలకు మీరిచ్చిన సమాధానములు సదభిప్రాయము గల ప్రతి వ్యక్తి కనులు తెరిపించుటకు సరిపోవును.

ఈ వేడుకలో స్పెయిన్ అంబాసిడర్ కూడ వచ్చియుండిరి. వారిట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ అభిప్రాయ స్వేచ్ఛ, సహనము, ఇతర ధర్మముల గౌరవము వంటి సున్నితమైన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానములు చాలా చక్కగా యున్నవి. ఓర్పు, మత స్వాతంత్ర్యము, సోదరభావము గురించి ఉపన్యాసములో తెలిపిన ఇస్లాం బోధన మనసుకు అతుక్కుపోవును. మతముల మధ్య సామరస్యము, ప్రపంచ శాంతి కొరకు ఈ విలువను పాటించుట ఎంతో అవసరమైనందున నేను వారిని సమర్థించుచున్నాను.

స్పెయిన్ పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. మానవత్వము కొరకు శాంతి, స్వాతంత్ర్యము, ప్రాణులందరిని సృష్టించిన దేవునితో ప్రేమ గూర్చి ఆకర్షణీయమైన సందేశమును విని సంతోషము కలిగినది. ఎందుకనగా నేడు ప్రపంచములో యుద్ధము, మతము పేరున చేయబడుచున్న దౌర్జన్యములు రోజు రోజుకు పెరుగుచున్నవి. ఇటువంటి శాంతి సందేశము పట్ల మనము కృతజ్ఞులుగా యుండవలెను. శాంతిని ఆశించు, ధర్మమును పాటించువారు నేడు ఏకము కావలెను. మన మధ్య విరుద్ధమైన విషయముల గురించి పట్టుబట్టే బదులు మన మధ్య సమానమైన విషయముల వైపు మనము దృష్టి సారించవలెను.

మోంటినెగ్రో నుండి కూడ ముగ్గురు వ్యక్తులు వచ్చి యుండిరి. జాతీయ పార్లమెంట్ సభ్యులైన ఒకరు ఇట్లనిరి. ఈ వేడుక జమాఅత్ కొరకు ఒక గొప్ప విజయము. వారి ఇమామ్ ఇస్లాం నిజమైన బోధనను గొప్ప స్థాయిలో ప్రవేశపెట్టిరి. హాలేండ్ పార్లమెంట్ సభ్యుల ప్రశ్నలు అతి క్రూరమైనవి. అయినను వారు నిదర్శనములతో, వాస్తవములతో కూడిన సమాధానములిచ్చిరి. ఆత్మ స్థైర్యము, నిదర్శమునతో ఇమామ్ జమాఅత్ మాట్లాడుతారని ఈ విషయము స్పష్టము చేయును. ప్రమాదకరమైన నేటి సమాజములో ఇటువంటి వేడుకల అవసరము ఎంతో గలదు.

మానవ హక్కుల రక్షణ సమితి ఇద్దరు స్త్రీ సభ్యులు అక్కడ యుండిరి. పార్లమెంట్‌లో ఇచ్చిన ఈ సందేశమును మొత్తం పాలసీ మేకర్స్‌ల వరకు అందించాలని అనిరి.

క్రోషియా నుండి అధికార పార్టీ ఒక పార్లమెంట్ సభ్యులు వచ్చి యుండిరి. వారిట్లనిరి. ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఎంతో స్పష్టముగా, ప్రభావిత రూపంలో ఇస్లాం బోధనలను ప్రస్తావించిరి. ప్రపంచములో శాంతి స్థాపన కొరకు ఇస్లాం బోధనలు చాలా ప్రభావితమగును. ముస్లిములందరు ఈ బోధనలను సహృదయముతో పాటించినచో ప్రపంచము శాంతికి నిలయమగును. మరల ఇట్లనిరి. అభిప్రాయ స్వేచ్ఛ గురించి ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ స్పష్టమైన వైఖరిని తెలిపిరి. అది ఎంతో ప్రభావితమైనది. ప్రత్యేకముగా హోలోకాస్ట్ గురించి పలు దేశములలో యున్న ఆంక్షల పట్ల వారి వైఖరిని బలపరచెను. పాకిస్తాన్‌లో అహ్మదీయులపై హింసలు జరిగినను అహ్మదియ్య జమాఅత్ అధినేత నేరుగా పాకిస్తాన్‌ను విమర్శించుటలో చాలా జాగ్రత్త వహించిరి. నిజమైన ఇస్లాం బోధనను ముస్లిములు పాటించాలని వారెంతో ప్రభావితముగా ఆదేశించిరి. ఆయుధాలపై ఆంక్షలు, నిధుల అందజేతను నిలిపివేయాలను అభిప్రాయము ఎంతో వాస్తవమైనది. ప్రపంచములోని శక్తివంతమైన దేశములు చిత్తశుద్ధితో, నిజాయితీతో ఈ విషయములను పాటించినచో ప్రపంచము శాంతి వైపు తిరిగి వచ్చును.

స్వీడన్ నుండి వచ్చిన పార్లమెంట్ సభ్యులు ఇట్లనిరి. ఉపన్యాసము ఎంతో బాగుండెను. ప్రభావము చేసే విధముగా యుండెను. ధార్మిక నాయకులైన స్థాయిలో అధికారము గల ప్రపంచ నాయకులను కుదిపివేసిరి. ఉపన్యాసములో ఒక సత్యము యుండెను. ఎలాంటి దాగుడుమూతలు లేకుండెను. శాంతి, న్యాయము, సహనము, ప్రేమ, సోదరభావము గురించి ఇమామ్ జమాఅత్ ఎంతో సులభమైన రీతిలో శ్రద్ధ కలిగించుచు ప్రపంచమునకు సందేశమందించిరి.

విదేశీ వ్యవహారాల కమిటి సభ్యుల తరపున అభిప్రాయ స్వేచ్ఛ గురించి ప్రశ్నల పట్ల వారి సమాధానములు నిదర్శనములతో, వివేకముతో కూడినవై యుండెనని వారనిరి. యూదులను ప్రస్తావించినను వారు అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ సంజ్ఞ ను అర్థము చేసుకోలేక పోయిరి. యదార్థమేమనగా మా దేశములో నాజీల విత్తనము నాటుట కూడ చట్ట రీత్యా నిషేధించబడెను. నాటినచో శిక్ష, జరిమానా విధింతురు.

అల్బానియా రాజధాని అయిన తరానా నుండి అక్కడి మేయర్ ప్రధాన సలహాదారులు, వారి ప్రభుత్వ ధార్మిక వ్యవహారాల కమిటి యుండును, దాని అధ్యక్షులుగా కూడ యుండిరి. ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇంత గొప్ప స్థాయిలో ఇస్లాం ప్రచారము చేయుచున్నదని నా ఊహలో కూడ లేకుండెను. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఎంతో గొప్ప రీతిలో. ఆసక్తికరమైన విధానములో ఇస్లామీయ బోధనలను ప్రస్తావించిరి.

బౌద్ధ మతము, ఇస్లాం ఇతర ధర్మముల నిపుణులైన ఆమ్‌స్టర్‌డ్యామ్ విశ్వవిద్యాలయ ప్రొ॥ తమ అభిప్రాయములను తెలుపుచు ఇట్లనిరి. ఇస్లాం శాంతియుత బోధనను ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ఎంత స్పష్టముగా తెలిపిరనగా మా మతసామరస్య (ఇంటర్ ఫెయిత్ డైలాగ్) సభలలో వారు పాల్గొనుట తప్పనిసరి అని నేను భావించుచున్నాను. ఇస్లాం నిజమైన, స్వచ్ఛమైన ముఖము మాకు తెలియుటకు మా వేడుకలలో జమాఅత్ తప్పక పాల్గొనవలెను.

ఇంతే కాక హాలేండ్‌లో నేనున్న 4,5 రోజులలో ప్రతి రోజు ఏదో ఒక పత్రిక, టి.వి. ప్రతినిధులు వచ్చి ఇంటర్వ్యూ తీసుకున్నారు. వారితో సుదీర్ఘ మాటలు మాట్లాడినాను. అర్థ గం॥ నుండి 30,35,40 ని॥ వరకు కూడ ఒక్కొక్క ఇంటర్వ్యూ కొనసాగెను. అందులో వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రటకన స్థాయి, ఇస్లాం బోధన, ప్రపంచ శాంతి, ఖిలాఫత్ మొ॥ అంశములు తెలిపితిని. వివరములు మీరు తరువాత చదువుదురు లేదా చూచెదరు. ఈ విధముగా అక్కడ జమాఅత్ పరిచయము చాలా విస్తృత రూపంలో జరిగినది. ప్రొ॥ గారు చెప్పినట్లు ఇస్లాం గురించి వాస్తవమైన బోధనను తెలుసుకోదలచినచో తప్పక అహ్మదీయులను చేర్చాలను అభిప్రాయము ఇప్పుడు ఈ దేశ విద్యావంతుల శ్రేనిలో కలిగినది.

ఇంటర్వ్యూల గురించి నేను చెప్పినట్లు ఇంటర్వ్యూ 5 అక్టోబర్‌న నన్‌స్పీట్ రేడియో చానల్ ఆర్.టి.వి.నన్‌స్పీట్ జర్నలిస్ట్ తీసుకున్నాడు. అది అక్కడి బైతున్నూర్ మస్జిద్ నుండే ప్రత్యక్ష ప్రసారం చేయబడెను. దీని ప్రత్యక్ష ప్రసారము ద్వారా మొత్తం ప్రపంచంలో వినబడెను. 5 అక్టోబర్‌నే హాలేండ్‌లోని ఒక రీజ్నల్ టెలివిజన్ స్టేషన్ గిల్డర్‌ల్యాండ్ జర్నలిస్ట్ ఇంటర్వ్యూ తీసుకొనెను. ఈ టి.వి. స్టేషన్ ద్వారా కూడ ఈ ప్రాంతములోని సుమారు 2 మిలియన్ కంటే అధిక ప్రజలకు ఈ సందేశము అందినది. మీ వద్ద బి.బి.సి.కు యున్న ప్రాముఖ్యత ఇక్కడ దీనికున్నదని ఆ జర్నలిస్ట్ స్వయముగా తెలిపెను.

అనంతరం 6 అక్టోబర్‌న హాలేండ్ నేష్నల్ పత్రిక జర్నలిస్ట్ ఇంటర్వ్యూ తీసుకొనెను. ఈ పత్రిక తక్కువ సంఖ్యలోనే ముద్రించబడును. అనగా 50 వేలు. కాని దీనిని ఇంటర్నెట్‌పై చదివే వారి సంఖ్య లక్షలలో యున్నది. 7 అక్టోబర్‌న మరో రీజ్నల్ పత్రిక జర్నలిస్ట్ వచ్చి ఇంటర్వ్యూ తీసుకొనెను. ఈ పత్రిక ముద్రణ సుమారు ఒక లక్ష గలదు. అనంతరం 9 అక్టోబర్‌న హాలేండ్ పత్రిక జర్నలిస్ట్ ఇంటర్వ్యూ తీసుకొనెను. దీని సంఖ్య కూడ చాలా యున్నదని అందురు. ఇదొక ధార్మిక పత్రిక. ఈ ఇంటర్వ్యూలు, మీడియా ద్వారా దైవకృపానుసారము చాలా పరిచయం జరిగినది.

సంక్షిప్తముగా నేను చెప్పినట్లు మొదటి ప్రయత్నములోనే ఇంత విస్తృత స్థాయిలో


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

ప్రచారము జరిగినది. ఇలా వారి కార్యక్రమము చాలా మంచిగా యుండెను. హాలేండ్ మరో మూడు నేష్నల్ పత్రికలు పర్యటన పేరుతో వర్తలు, నివేదకలు ప్రచురించినవి. 9 పత్రికలు తమ ఇంటర్నెట్ ఎడీషన్‌లో వార్తలు ప్రచురించిరి. పత్రికల ద్వారా మొత్తం 3 మిలియిన్ కంటే అధిక ప్రజలకు సందేశము అందినది. నేను ప్రస్తావించిన ఆర్.టి.వి. రేడియో (ఇంటర్‌వ్యూ) కూడ పి.ఎన్.టి.వి. నెట్‌వర్క్ ద్వారా జాతీయ స్థాయిలో వెబ్‌స్ట్రీమ్ ద్వారా ప్రపంచమంతటా ప్రసారమైనది. ఈ విధముగా రేడియో ద్వారా సుమారు అర్ధ మిలియన్ ప్రజల వరకు సందేశమందినది. వారి టి.వి. చానల్ కూడ పర్యటన పేరున 5 ని॥ వార్తను ప్రచురించెను. ఇందులో లోక్‌సభ, మస్జిద్ శంకుస్థాపన వార్త కూడ యుండెను. ఇంతే కాక దేశ నేష్నల్ టి.వి.లో వార్తలు ప్రసారమైనవి. ఇలా ఈ రెండు టి.వి. చానల్స్ ద్వారా 5 మలియిన్ ప్రజల వరకు సందేశమందినట్లు వారి అంచనా. మొత్తమ్మీద చూచినచో ఈ ప్రింట్ మీడియా ద్వారా వీరి మొదటి ప్రయత్నంలోనే హాలేండ్‌లో ఈ సారి 8 మిలియన్ ప్రజల వరకు సందేశమందినది.

హాలేండ్‌లో జమాఅత్ హాలేండ్ రెండవ మస్జిద్ శంకుస్థాపన చేయు అనుగ్రహము లభించినది. అల్లాహ్ తాలా దీని నిర్మాణమును త్వరగా పూర్తి చేయుగాక! 60 సం॥ తరువాత అక్కడి జమాఅత్ అధికారికంగా మస్జిద్ నిర్మించుచున్నది. కేంద్రములున్నవి. ఒకట్రెండు కేంద్రములను తీసుకున్నారు. కాని అధికారికంగా మస్జిద్ లేకుండెను. ప్రస్తుతము మస్జిద్ చాలా అవసరముండెను. శంకుస్థాపన వేడుకలో పాల్గొన్న అతిథుల సంఖ్య 102. అల్‌మేరె నగరములో మస్జిద్ నిర్మించబడుచున్నది. అక్కడి మేయర్, న్యాయమూర్తులు, న్యాయవాదులు, వైద్యులు, అర్కిటెక్ట్స్, ధార్మిక నాయకులు అనగా జీవితములోని వివిధ విభాగములకు చెందిన అతిథులు పాల్గొన్నారు. వీరే కాక గత వేడుకలో పాల్గొన్న అల్బానియా, మోంటినెగ్రో, క్రోషియా, స్వీడన్, స్పెయిన్, స్విట్జర్ల్యాండ్ అతిథులు కూడ పాల్గొనిరి.

అల్‌మేరె మేయర్ గారు తమ అభిప్రాయమును తెలుపుచు ఇట్లనిరి. మస్జిద్ గురించి మీరు తెలిపిన మీ విషయములను విని నేను చాలా ప్రభావితమైనాను. మీరిచ్చిన ఈ సందేశము శాంతియుత వాతావరణము నెలకొల్పుటకు చాలా ఉపయోగపడును. మనమందరము కలిసి దీనికి కార్యరూపమిచ్చుటకు ప్రయత్నించవలసిన అవసరమున్నది. మస్జిద్ ద్వారా ఈ శాంతియుత సందేశము తప్పక వ్యాపించునని మేము ఆశించుచున్నాము.

ఈ సందేశము అన్ని వర్గములకు ఒక కార్యరూపం అని అక్కడి లోకల్ కౌన్సిల్ సభ్యులనిరి. మరో రాజకీయ లిబరల్ పార్టీ యున్నది. దీని నాయకుడు ఇట్లనిరి. భవిష్యత్తులో శాంతి స్థాపనకు మీ జమాఅతే ఆధారము. నేష్నల్ ముస్లిమ్ రేడియో పేరున అక్కడ ఒక ముస్లిం రేడియో కూడ ప్రసారమగుచున్నది. మస్జిద్ శంకుస్థాపన రోజున నేష్నల్ ముస్లిమ్ రేడియో నాలుగున్నర ని॥ల నివేదికను అల్‌మేరెలో మస్జిద్ శంకుస్థాపన గురించి ప్రసారము చేసెను. ఇందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వితీయ అవతరణ గురించి తెలిపిరి. మసీహ్ మౌవూద్ ఖలీఫ అని, అల్‌మేరెలో మస్జిద్ శంకుస్థాపన కొరకు వచ్చినారని నా గురించి కూడ చెప్పినారు. శంకుస్థాపన సందర్భమున చేసిన ఉపన్యాసములోని కొన్ని భాగములను కూడ ఈ నివేదికలో వినిపించిరి. ఇంతేకాక మీడియా కూడ చాలా వార్తలు ప్రచురించెను.

అనంతరం జర్మనీలో 2 మస్జిదుల శంకుస్థాపన చేసినాను. నగర గౌ॥ పౌరులు, విద్యావంతుల శ్రేణి అక్కడికి కూడ వచ్చెను. ఇక్కడ కూడ మంచి వేడుకలు జరిగినవి. జమాఅత్ పరిచయం అక్కడ యున్నది. కాని జమాఅత్ పరిచయం అక్కడ మరింత పెరిగినది. హాలేండ్ నుండి జర్మనీ వెళు చున్నప్పుడు (Nordhorn) నోర్‌ధారన్‌లో మస్జిద్‌నకు శంకుస్థాపన చేసినాను. అక్కడ ఒక టి.వి. చానల్ ఇంటర్‌వ్యూ కూడ తీసుకొని, దానిని ప్రసారము చేసెను. ఒక మాజీ మేయర్ కూడ అక్కడికి వచ్చి యుండిరి. వేడుక తరువాత వారిట్లనిరి. ఈ ఆదివారము చర్చికి పోవలసిన అవసరం లేదని నేను నా మిత్రులకు చెప్పినాను. ఎందుకనగా మనకు అవసరమున్న విషయములు వీరి ఖలీఫా చెప్పినారు. ఈ విధముగా కూడ కొందరు తమ అభిప్రాయములను తెలుపుదురు. అల్లాహ్ తాలా నిజజీవితములో కూడ వారి హృదయములను తెరుచుగాక! వాస్తవముగా ఇస్లాం బోధనను అర్థము చేసుకొని స్వీకరించు వారగుదురు గాక! ఒక జర్మన్ స్త్రీ ఇట్లనిరి. వాస్తవముగా ఇది చాలా మంచి వేడుక. నాకు ఇస్లాం గురించి ఎక్కువ తెలియదు. కాని నేడు ఖలీఫతుల్ మసీహ్ చెప్పిన విధానము వలన నాకు మంచిగా అర్థమైనది.

మరో జర్మన్ వ్యక్తి ఇట్లనిరి. నేను ధార్మికంగా కేథలిక్‌ను. నేడు నేను మరో అందమైన ధర్మము అనగా ఇస్లాం గురించి తెలుసుకున్నాను. ఖలీఫా ఉపన్యాసము వలన ఇస్లాం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగినది. వారు మాకు ఇస్లాం వాస్తవమును తెలిపినారు. ప్రేమ, సామరస్యము, శాంతి ఇస్లాం పునాదులని నాకు తెలిసినది. ఇస్లాం పొరుగు వారి హక్కులను నొక్కిచెప్పునను వారి విషయము నాకు చాలా నచ్చినది. మరో జర్మన్ మహిళ ఇట్లనిరి. నేను ధార్మికురాలిని కాదు. ఏ ధర్మమును నేను విశ్వసించను. ప్రపంచములో ఒక ఖలీఫా ఉన్నారను విషయము కూడ నాకు తెలియదు. కాని నేడు నేను ఆ ఖలీఫాను చూచితిని, వింటిని. కనుక ఇస్లాం గురించి సదభిప్రాయమును తీసుకొని నేను వెళ్లుచున్నాను. మస్జిద్ కేవలము ప్రార్థన కొరకే కాదు, ప్రజల సేవ కొరకు కూడ అని నేడు నేను నేర్చుకున్నాను. మస్జిద్‌లో పొరుగువారి హక్కులను చెల్లింతురని కూడ తెలుసుకున్నాను. మస్జిద్ శాంతిని వ్యాపించు స్థలమని నేను నేర్చుకొన్నాను. ఒక వ్యక్తికి ఇస్లాం గురించి కాగల ప్రశ్నలు, భయము నేడు ఇమామ్ జమాఅత్ ఉపన్యాసముతో దూరమగును.

మరో అతిథి జర్నలిస్ట్ ఇట్లనిరి. ఈ వేడుక తరువాత నేను జమాఅత్ ఇమామ్ ఇంటర్‌వ్యూ తీసుకోవాలని సంకల్పించితిని. కాని ఖలీఫతుల్ మసీహ్ ఉపన్యాసము వినిన తరువాత ఎటువంటి ఇంటర్‌వ్యూ అవసరం లేదని అనిరి. ఎందుకనగా ఇస్లాం గురించి రాగల భయము, ప్రశ్నలన్నిటికి ఖలీఫతుల్ మసీహ్ తమ ఉపన్యాసములో సమాధానమిచ్చిరి.

మరో మహిళ ఇట్లు తెలిపెను. వారి భర్త కూడ వచ్చియుండిరి. లోనికి రమ్మని అనగా నేను లోనికి రానని అనిరి. కార్లో వారిని అక్కడే దింపి వేసి మార్కింగ్‌లోకి పోయిరి. ఇది ముస్లిముల వేడకు. ఇక్కడ బాంబ్ పలే అవకాశమున్నదని నా మనసు చెప్పుచున్నది. కనుక నా ప్రాణము నాకు ప్రియమైనది, నీవు చనిపోదలచినచో నీవు వెళ్లుము. నేను రాను అనిరి. నీవు ఒక మంచి కార్యక్రమమును పోగొట్టుకున్నావని, (miss) అక్కడ శాంతి, ప్రేమానురాగము తప్ప మరేమియును లేకుండెనని ఇప్పుడు నేను బయటికి వెళ్లి వారికి తెలిపెదను. ఇంకో జర్మన్ మహిళ కూడ ఈ సందర్భమున వచ్చియుండిరి. ఉపన్యాసము వినుచుండగా ఇది సత్యము. ఇది సత్యమని అనుచుండిరి. తరువాత తమ అభిప్రాయములను ఇట్లు వెల్లడించిరి. నేను మొదటిసారి ఈ కార్యక్రమములో పాల్గొన్నాను. నేను మీ ఏర్పాట్లను చూచి ఆశ్చర్యపోయాను. మీ వ్యవస్థలోని ప్రతి వ్యక్తి చాలా శిక్షణపొందినట్లు కనిపించుచున్నాడు.

ఇటువంటి అభిప్రాయములు కూడ మనము శిక్షణపొందినవారిగా సదా కనిపించాలని మన దృష్టిని కలిగించుటకు ఉపయోగపడవలెను. తాత్కాలిక సందర్భములలోనే కాక శాశ్వతముగా మనలో ఈ మార్పులను కలిగించుకోవలెను. స్వాతంత్రము పేరున పిల్లలకు ఈ బోధననేను చాలా దుఃఖముతో చెప్పుచున్నాను. నేర్పబడిన ప్రవర్తనలను మేము జర్మన్లు పోగొట్టుకున్నాము.

మరల ఇట్లనిరి. నేను పిల్లలకు ఇంట్లో నేర్పదలచిన ప్రవర్తనలకు విరుద్ధముగా పాఠశాలలో బోధించుచున్నారు. కాని నాకిక్కడ మానవుని నిజమైన గౌరవము కనిపించుచున్నది.

స్వాతంత్ర్యము పేరున పిల్లలకు అందించుచున్న ఈ విద్య అధికమని ఈ ప్రజలు భావించుచున్నారు. ఇక్కడ నివసించేవారు స్వయముగా ఈ విషయముల వలన చాలా ఆందోళనలో యున్నారు. వీరి ప్రతి విషయము నిజమైనది కాదని, కనుక మీరు ఇస్లామీయ విలువలను గమనించుచు, పాటించుట అనివార్యమని మన ప్రతి కుటుంబములోని పిల్లలకు ప్రత్యేకముగా బోధించవలసిన అవసరమున్నది.

మరో అతిథిలైన పురుషులున్నారు. వారిట్లనిరి. క్రైస్తవ మతము నిర్జీవమైనది. పై పై మాటలు తప్ప స్ఫూర్తి లేనే లేదు. కాని నాకిక్కడ సజీవ మతము కనిపించినది.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 07 NOV 2019 Issue No. 45

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

నేను ఆఫ్రీకా గురించి అక్కడ నీరు కలభించదని ప్రస్తావించినాను. ఆఫ్రీకాలో నీరు కూడ లభించదని మీరు ప్రస్తావించినప్పుడు అక్కడ ఒక స్త్రీ కూర్చొనియుండిరి. ఆఫ్రీకాలో నీరు అందించుటకు అహ్మదియ్య జమాఅత్ చేయుచున్న కృషిని విని తన 8 సం॥ల కుమారుని చెవిలో ఇట్లనెను. నీరును అస్సలు వృధా చేయకూడదు. అతని వెంట మరో మగ్గురు, నలుగురు పిల్లలు కూర్చొని యుండిరి. వ్రేలు సంజ్ఞతో వారి మాటలను వినుము, మీకు అర్థమగునని అనుచుండిరి.

ఇదే విధముగా మరో దంపతులు అక్కడ కూర్చొనియుండిరి. అక్కడ ఒక అహ్మదీయునితో ముసుగు గురించి సంబాషణ మొదలయ్యెను. పురుషులు మాత్రమే యున్నారు స్త్రీలెందుకు లేరు, స్త్రీల కొరకు వేరే ఏర్పాట్లు ఎందుకున్నవి అని అడిగిరి. వారు నా ఉసన్యాసము వినిరి. వారికి ముసుగు గురించి గల కారణము తెలుపబడెను. అప్పుడు వారిట్లనిరి. పశ్చిమములో స్త్రీ స్వాతంత్రము కేవలము పైపైనే గలదు. ఇది నిజమైన స్వాతంత్రము కాదు. మీరు ముసుగు భావము (concept) ను ఇప్పుడు తెలిపినందున ఇందులోనే స్త్రీ గౌరవము గలదని మాకు అర్థమైనది. ఇతరులకు ఇస్లాం బోధన అర్థమగుచున్నది. కనుక ముసుగు గురించి మన స్త్రీలకు కొన్ని సార్లు కలిగే అనుమానములు (complex) కలుగకూడదు. వారి ఆత్మ స్థైర్యము పెరగవలెను. ఎటువంటి అనుమానము, సందేహము కలుగకూడదు.

ఒక స్త్రీ తమ భర్తతో వచ్చియుండిరి. నేటి వేడుకలోని ప్రతి విషయము నాకు నచ్చినది. ఇస్లాం గురించి నేను చాలా అన్వేషించేవాడిని. ఇస్లాం సర్వము మేలని నాకు నేడు తెలిసినది. మనమందరము ఒకే దేవుని సృష్టి అయినందున మనమందరము కలిసిమెలిసి శాంతితో నివసించాలని చెప్పిన ఇమామ్ జమాఅత్ విషయము నాకు నచ్చినది. ఈ విషయములు నాపై చాలా ప్రభావము చూపెను. వారి భర్త కూడ ఇట్లనిరి. నేడు మీ ఖలీఫా ఏమేమి మాట్లాడుతారని నాకు కూడ చాలా వ్యాకులత యుండెను. కాని ఖలీఫా ఉపన్యాసము వినిన తరువాత వారి ప్రతి విషయముతో ఏకీభవించగలనని నేను చెప్పగలను. మస్జిదులు శాంతి నిలయములని నాకు నేడు తెలిసినది. వారు తమ ఉపన్యాసములో మొత్తం శాంతి గురించే మాట్లాడిరి. ప్రజలు పరస్పరము భయపడే బదులు పరస్పరము నమ్మవలెను. ఈ విషయములను వినిన తరువాత నాకు మస్జిదుల గురించి ఎలాంటి భయము మిగల లేదు. అక్కడికి వచ్చిన మరో మిత్రులు ఇట్లనిరి. నేను నాస్తికుడిని. మతమునకు విరోధిని. అన్ని రకాల ప్రజల కొరకు వారు సహనము కలిగియున్నారని నేడు మీ ఖలీఫా నిరూపించినారు. ఇస్లాం ఓర్పు గల ధర్మమని వారి ఉపన్యాసముతో నిరూపితమైనది. మనము మన వివాదములను, జగడములను అంతము చేసుకోవాలని ఖలీఫా సందేశముండెను. ఖలీఫా ప్రస్తావించిన విషయములన్నియు నేడు చాలా అవసరమను విషయమును నేను తిరస్కరించలేను.

మరో మహిళ ఇట్లనిరి. జమాఅత్ మాట్లాడిన విషయములు చాలా అవసరమైనవి. నేడు ప్రపంచము చీలికకు గురైనది. మనందరిని ఏకము చేయు విధముగా జమాఅత్ ఇమామ్ సందేశముండెను. ఖలీఫతుల్ మసీహ్ విషయములను కేవలం ముస్లిములు మాత్రమే కాదు క్రైస్తవులు, యూదులు, ఇతరులందరు వారి మాటల వైపు దృష్టి సారించవలెను. ఇస్లాం గురించి గల నా విరుద్ధ అభిప్రాయము సానుకూలముగా మారిపోయినది.

ఇక్కడి పత్రికలు కూడ వార్తలు ప్రచురించినవి. నోర్డన్ (Nordhorn) స్థానిక పత్రిక మస్జిద్ శంకుస్థాన వార్తను విపులముగా ముద్రించెను. నిజమైన ముస్లిములు శాంతి, ప్రేమ, ఐక్యతను ప్రోత్సహింతురని వ్రాసెను. తమ పొరుగువారితో మంచిగా వ్యవహరించుట ప్రతి వ్యక్తి కర్తవ్యము. నా ఉపన్యాసము పేరున మాట్లాడిరి. దీని ముద్రణ చాలా యున్నది. ఈ పత్రికల ద్వారా సుమారు మూడు లక్షల ఇరవై వేల మందికి సందేశమందినది.

అనంతరం నోర్డన్‌హారన్‌కు చెందిన మస్జిద్ సాదిఖ్ గలదు. ఈ ప్రాంత టి.వి. దీని పేరున 2 ని॥ల వార్తను ప్రసారము చేసెను. దీనిన కొన్ని మిలియన్ ప్రజలు తిలకింతురు. అక్కడి స్థానిక పత్రికలున్నవి. ఈ పత్రికల పూర్తి సంఖ్య ఒక లక్ష 70 వరకున్నది. అన్నిటి కంటే పెద్ద దిన పత్రిక బిల్డ్ (Blid) ప్రాంతీయ ఎడీషన్లలో కూడ వార్త ప్రచురితమైనది. శంకుస్థాపన పేరున ఇంతకు ముందు కూడ రెండు సార్లు వార్తలు ప్రచురితమైనవి. నోర్డన్ హొరాన్ మస్జిద్ వారత& రేడియో కూడ వచ్చినది. మొత్తమ్మీద అక్కడి రెండు మస్జిదుల శంకుస్థాపన పెట్టబడగా వాటి వార్తలు నాలుగు లక్షల తొంబై వేల ముద్రణ సంఖ్య పత్రికలలో వార్తలు వచ్చినవి. వీటి ద్వారా మస్జిద్ శంకుస్థాపన వార్తలు అందినవి, ఇస్లాం సందేశమందినది. వీటితో పాటు టి.వి., రేడియో చానల్స్‌లను వినే వారి సంఖ్య మిలియన్లలో గలదంటారు.

జామిఅ అహ్మదియ్య జర్మని ప్రథమ తరగతి (విద్యార్థులు) తమ ఏడు సం॥ల కోర్సును పూర్తి చేసి, ఈ సం॥ ఉత్తీర్ణులైరి. 16 ముబల్లిఘీన్లు సిద్ధమైనారు. వారి వార్షిక కాన్వొకేషన్ (పట్టాలు బహుకరించుటకు నిర్వహించబడు విశ్వవిద్యాలయ సభ) కూడ యుండెను. జర్మని పర్యటన అసలు ఉద్దేశము ఇదే. బైతుస్సుబూహ్ చిన్న భవనములో కొన్ని గదులలో 2008వ సం॥లో జామిఅ ప్రారంభమయ్యెను. అన్ని వసతులు గల జామిఅ భవనమును వారిప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహముతో నిర్మించుకున్నారు. తరగతి గదులు, మాల్స్, గ్రంథాలయము, హాస్టల్ మొ॥ అన్ని యున్నవి. మంచి అందమైన భవనములున్నవి. అక్కడ కాన్వొకేషన్ యుండెను, వారి వేడుక యుండెను. దైవ కృపానుసారము అది కూడ చాలా మంచిగా యుండెను. ఉత్తమ రీతిలో సేవ చేయు అనుగ్రహము చదువు పూర్తి చేసుకున్న ఈ మరబ్బీలకు అల్లాహ్ కలిగించుగాక! విశ్వసనీయతతో తమ సమర్పణను పూర్తి చేయుటకు అనుగ్రహించుగాక!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

“మన జమాఅత్ గురించి అల్లాహ్ తఆలా గొప్ప గొప్ప వాగ్దానములు గలవు. ఏ మానవుని వివేకము లేదా దూరదృష్టి లేదా ప్రాపంచిక సాధనములు ఈ వాగ్దానములకు మనలను చేర్పలేవు. అల్లాహ్ తఆలా స్వయముగా సాధనాలను అందించును. అప్పుడీ కార్యము పూర్తి అగును.”

(మల్ఫూజాత్ సంపుటి 7 పుట 430,431-ఎడీషన్ 1985 ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి.

“దేవుడు ఈ సంస్థను స్థాపించినాడు, అతని కృపాతోనే ఇది వ్యాపించుచున్నదని నాకు తెలుసు. అల్లాహ్ తఆలా సంకల్పించనంత వరకు ఏ జాతి ప్రగతి సాధించలేదు. అది వ్యాపించనూ లేదు. కాని అల్లాహ్ తఆలా కోరినది విత్తనము వలె అగును. విత్తనము కంటే ముందు దాని పెరుగుదల, దాని లక్షణములను ఎవరు అర్థము చేసుకోలేరు. ఆ జాతి ప్రగతిని కూడ కష్టతరం, అసాధ్యముగా భావింతురు.”

(మల్ఫూజాత్ సంపుటి 7 పుట 430,431-ఎడీషన్ 1985 ఇంగ్లాండ్)

(అనగా విత్తనము మొలకెత్తునా లేదా అని ఎరరికి తెలియదు. కాని మొలకెత్తిన తరువాత ఫలించును, ఇదే విధముగా జాతి ప్రగతిని కూడ ప్రజలు ఇలాగే బావింతురు. పెరుగునో పెరగదో తెలియదు.) ఇది జరగాలని అల్లాహ్ తఆలా నిర్ణయించినప్పుడు జరుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా వాగ్దానమున్నది. అది అతని నిర్ణయము. ఇన్షాఅల్లాహ్ తఆలా జమాఅత్ పెరుగును, వ్యాపించును, అభివృద్ధి చెందును. ఇదే వ్యవహారాము ప్రతి చోట జమాఅత్‌తో మనకు కనిపించుచున్నది. జరుగుచున్న ఇదంతా, నేను తెలిపిన నివేదిక మొత్తం అల్లాహ్ తఆలా కార్యములు. ఒకరి వ్యక్తిగత లేదా వ్యవస్థలోని కొందరి సభ్యుల గొప్పతనము కాదు. అల్లాహ్ తఆలా శుభముతోనేఈ కార్యక్రమము విజయవంతమైనది. అల్లాహ్ తఆలా నిర్ణయమును అర్థము చేసుకొంటూ చేయగలిగిన ప్రయత్నము మనము చేయవలెను. తద్వారా మనము కూడ దీనిలో భాగస్వాములగుదుము. అల్లాహ్ తఆలా శుభములను పొందువారమగుదుము. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz